ప్రజాస్వరం
PRAJASWARAM
తెలుగు దినపత్రిక

MHR TV

మెదక్ సంపుటి: 19 సంచిక : 65 శుక్రవారం 07, నవంబర్ 2025 పేజీలు: 06 వెల: రూ.1

Circulated By: Hyderabad-Medak-Sangareddy-Nalgonda-Warangal-Nizamabad-Adilabad -Vijayawada-Guntur-Vizag-Kurnool | www.prajaswaramdaily.com



# భారత మహిళా జట్టుతో ప్రధాని నరేంద్ర మోదీ భేటీ

- సోషల్ మీడియాలో వీడియో వైరల్
- హర్లీన్ డియోల్ క్యాచ్‌ను గుర్తు చేసిన మోడీ
- మీ స్కిన్ కేర్ రహస్యం ఏమిటంటూ మోడీని ప్రశ్నించిన క్రీడాకారిణి

హైదరాబాద్, ప్రజాస్వరం

తొలిసారి వన్డే ప్రపంచకప్‌ను గెలుచుకున్న భారత మహిళా క్రికెట్ జట్టుతో ప్రధాని నరేంద్ర మోదీ ప్రత్యేకంగా భేటీ అయ్యారు. ఈ సందర్భంగా ప్రతి ప్లేయర్‌తో ఆత్మీయంగా మాట్లాడి వారిని అభినందించారు. ఫైనల్ బంతిని హర్మన్‌ప్రీత్ కౌర్ జేబులో వేసుకోవడం గురించి చర్చిస్తూ, ఆ బంతి అదృష్టవశాత్తూ తన దగ్గరికి వచ్చిందని, దాన్ని గుర్తుగా ఉంచుకున్నానని హర్మన్ తెలిపారు. ప్రధాని మోదీ 2021లో ఇంగ్లాండ్‌పై హర్లీన్ డియోల్ మిగతా 3లో..



02

## మేము సర్వేలు నమ్మడం లేదు

కాంగ్రెస్, బీఆర్ఎస్ చీకటి ఒప్పందం
ప్రజలు బీజేపీ వైపు చూస్తున్నారు
మీట్ ది ప్రెస్‌లో కేంద్రమంత్రి కిషన్ రెడ్డి



## తుపాకీ పట్టిన వీసీ సజ్జనార్

థ్రిల్లింగ్‌గా ఉందంటూ పోస్ట్!
మరలా తుపాకీ పట్టిన వీసీ సజ్జనార్
ఫైరింగ్ ప్రాక్టీస్ సెషన్‌లో పాల్గొన్న సజ్జనార్
థ్రిల్లింగ్‌గా ఉందంటూ కమిషనర్ పోస్ట్

02

# ఉప ఎన్నికపై ఏమాత్రం నిర్లక్ష్యం వద్దు



## కలిసికట్టుగా శ్రమిస్తే విజయం మనదే

గడపగడపకు వెళ్లి ప్రచారం చేయండి
నేతలంతా సమన్వయంతో వ్యవహరించండి
జూబ్లీహిల్స్ ఎన్నికను ప్రతిష్ఠాత్మకంగా తీసుకోండి
ప్రభుత్వ పథకాలను ప్రజలకు వివరించాలి
తప్పుడు ప్రచారాన్ని ఎప్పటికప్పుడు తిప్పికొట్టాలి
పార్టీ నేతలకు సీఎం రేవంత్ రెడ్డి సూచనలు
క్యాంప్ కార్యాలయంలో ముఖ్యమంత్రి కీలక సమీక్ష
హాజరైన పీసీసీ చీఫ్, మీనాక్షి, భట్టి సహా నేతలు

హైదరాబాద్, ప్రజాస్వరం

జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలు సమీపిస్తున్న సందర్భంలో, తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పార్టీ నాయకులకు స్పష్టమైన మార్గదర్శకత్వం ఇచ్చారు. చిన్నపాటి నిర్లక్ష్యం వహించినా నష్టపోతామని సీఎం పేర్కొన్నారు. నాయకులందరూ కలిసికట్టుగా పనిచేయాలని సూచించారు. ఇటీవల క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన సమీక్ష సమావేశంలో పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జ్ మీనాక్షి నటరాజన్, అలాగే అందుబాటులో ఉన్న మంత్రులు పాల్గొన్నారు. ఈ సమావేశంలో సీఎం రేవంత్‌రెడ్డి పార్టీ నేతలందరికి వ్యూహాత్మక ఆదేశాలు ఇచ్చారు. ఎమ్మెల్యేలు, మంత్రులు, సీనియర్ నాయకులు గడప గడపకు వెళ్ళి ప్రత్యక్ష ప్రచారం నిర్వహిస్తున్నారని, తమ కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేయాలని చెప్పారు. గత నెల 31, ఈ నెల 1, 4, 5 తేదీల్లో సీఎం స్వయంగా నియోజకవర్గంలోని పలు డివిజన్లలో రోడ్ షోలు నిర్వహించగా, కార్నర్ సమావేశాలు కూడా నిర్వహించారు. ఈ కార్యక్రమాలు ప్రజల దృష్టిని ఆకర్షించడం, పార్టీ మద్దతు పెంపు, ప్రభుత్వ పథకాల సులభమైన చేరికకు మిగతా 2లో



## మోదీ యువతకు ఉద్యోగాల బదులు డేటా మత్తు ఇస్తున్నారు

గతంలో మద్యం లేదా డ్రగ్స్‌తో జరిగే పని..
ఇప్పుడు ఇన్‌స్టాగ్రామ్, ఫేస్‌బుక్‌తో జరుగుతోంది: రాహుల్ గాంధీ
సోషల్ మీడియాను '21వ శతాబ్దపు మత్తు'గా అభివర్ణన
భారత యువత ఉద్యోగాలను చైనాకు తరలించారని ఆరోపణ
నితీశ్ కుమార్ రిమోట్ కంట్రోల్ ప్రధాని చేతిలో ఉందన్న రాహుల్
ఓట్ల దొంగతనాన్ని ప్రతిఘటించాలని యువతకు పిలుపు

హైదరాబాద్, ప్రజాస్వరం

లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ, ప్రధాని నరేంద్ర మోదీపై తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. దేశ యువతకు ఉద్యోగాలు కల్పించకుండా, వారికి చౌకగా డేటా అందించి సోషల్ మీడియాకు బానిసలను చేస్తున్నారని ఆయన ఆరోపించారు. దీన్ని '21వ శతాబ్దపు మత్తు'గా ఆయన అభివర్ణించారు. గురువారం బీహార్‌లోని పూర్ణియాలో జరిగిన భారీ బహిరంగ సభలో రాహుల్ ప్రసంగించారు. ఈ సందర్భంగా రాహుల్ గాంధీ మాట్లాడుతూ.. "మీ ప్రధాన మంత్రి ఇక్కడికి వచ్చి మీకు 21వ శతాబ్దపు మత్తును ఇచ్చారని చెప్పారు. గతంలో మద్యం లేదా డ్రగ్స్‌తో జరిగే పని, ఇప్పుడు ఇన్‌స్టాగ్రామ్, ఫేస్‌బుక్‌తో జరుగుతోంది. యువత 24 గంటలూ రీల్స్ చూస్తూనే ఉన్నారు" అని అన్నారు. సభకు హాజరైన వారిని ఉద్దేశించి, "ఇన్‌స్టాగ్రామ్, ఫేస్‌బుక్‌తో మీ జేబుల్లోకి ఎంత డబ్బు వచ్చింది? మీకు ఉద్యోగాలు కావాలా? లేక ఇన్‌స్టాగ్రామ్ కావాలా?" అని సూటిగా ప్రశ్నించారు. ప్రధాని మిగతా 2లో



## అబద్ధాలు చెప్పడంలో బిఆర్ఎస్, బిజేపీ పోటీ

అప్పుడు సాధ్యం కానిది ఇప్పుడు అవుతుందా?
బిజెపి పాలిత రాష్ట్రాల్లో ఎందుకు సన్నబియ్యం ఇవ్వడం లేదు
మంత్రి పొంగులేటి సమక్షంలో భారీ చేరికలు

హైదరాబాద్, ప్రజాస్వరం :-

జూబ్లీహిల్స్ నియోజకవర్గ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ గెలుపు తథ్యమని తెలిసి బిఆర్ఎస్, బిజేపీలు లేనిపోని అబద్ధాలతో ప్రజలను మభ్యపెడుతున్నాయని రాష్ట్ర రెవెన్యూ ,హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి, రెహమత్ నగర్ డివిజన్ కాంగ్రెస్ ఇన్‌ఛార్జి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గం మిగతా 3లో..

## ట్రంప్ నోట అదే మాట

భారత్--పాక్ శాంతి నావల్లే..
8 విమానాల కూల్చివేత..
ఇరు దేశాల మధ్య శాంతి నెలకొల్పింది నేనే
వాణిజ్య ఒప్పందాలు రద్దు చేస్తానని బెదిరించడంతోనే ఇది సాధ్యమైంది
కూల్చేసిన ఫైటర్ జెట్ల సంఖ్యను 7 నుంచి 8కి పెంచిన అమెరికా అధ్యక్షుడు



02



## గత ప్రభుత్వంలో అవినీతి అరాచకం రాజ్యమేలాయి

డ్రగ్, గన్ కల్చర్‌కు కేటీఆరే మూలం
ఎన్నికల ఫలితాలు చూసైనా బీఆర్ఎస్ నేతలు మారాలని హితవు
సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో జూబ్లీ హిల్స్ కు మహర్దశ
పారిశ్రామికవేత్తలు వెళ్లిపోతున్నారన్నది అవాస్తవమని వ్యాఖ్య
ప్రశాంతమైన హైదరాబాద్ కోసం కాంగ్రెస్ పార్టీ నీ గెలిపించాలి
మధురానగర్ లో ఇంటింటి ప్రచారంలో పాల్గొన్న మంత్రి తుమ్మల

హైదరాబాద్, ప్రజాస్వరం

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌పై రాష్ట్ర మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. రాష్ట్రంలో పెరిగిన డ్రగ్, గన్ కల్చర్‌కు కేటీఆరే మూలమంటూ సంచలన ఆరోపణలు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వంపై కేటీఆర్ చేస్తున్న 'బాకీ కార్డు' ప్రచారాన్ని తిప్పికొడుతూ, బీఆర్ఎస్ పాలనలో ఇచ్చిన హామీలు, రాష్ట్రంపై పెట్టిన లక్షల కోట్ల అప్పుల సంగతేంటని నిలదీశారు. ఈరోజు జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో ఎన్నికల ప్రచారం నిర్వహించిన అనంతరం తుమ్మల మీడియాతో మాట్లాడారు. బీఆర్ఎస్ ప్రభుత్వం ఇచ్చిన వాగ్దానాలను నెరవేర్చడంలో పూర్తిగా విఫలమైందని ఆయన విమర్శించారు. రాష్ట్ర మిగతా 2లో



# తుపాకీ పట్టిన వీసీ సజ్జనార్

- థ్రిల్లింగ్‌గా ఉందంటూ పోస్ట్!
- మరలా తుపాకీ పట్టిన వీసీ సజ్జనార్
- ఫైరింగ్ ప్రాక్టీస్ సెషన్‌లో పాల్గొన్న సజ్జనార్
- థ్రిల్లింగ్‌గా ఉందంటూ కమిషనర్ పోస్ట్

హైదరాబాద్, అఖండసూర్య

ఐఏఎస్ ఆఫీసర్ వీసీ సజ్జనార్ పేరు చెప్పగానే.. అందరికీ ముందుగా గుర్తొచ్చేది 'ఎన్‌కౌంటర్ స్పెషలిస్టు' అనే. ఎందుకంటే ఇప్పటికే ఆయన ఎన్నో ఎన్‌కౌంటర్‌లు చేశారు. హైదరాబాద్ పోలీస్ కమిషనర్ సజ్జనార్ మళ్లీ తుపాకీ పట్టారు. గురువారం ఉదయం హైదరాబాద్ శివార్లలోని తెలంగాణ గన్ అండ్ పిస్టల్ అకాడమీ (TGPA)లో జరిగిన ఫైరింగ్ ప్రాక్టీస్ సెషన్‌లో ఆయన పాల్గొన్నారు. హైదరాబాద్ సిటీ పోలీసు బృందంతో కలిసి పిస్టల్‌తో షూటింగ్ ప్రాక్టీస్ చేశారు. ఫైరింగ్ ప్రాక్టీస్ సందర్భంగా సీపీ సజ్జనార్ సోషల్ మీడియాలో ఓ పోస్ట్ చేశారు. 'ఈ రోజు హైదరాబాద్ సిటీ పోలీస్ బృందంతో కలిసి TGPAలో ఫైరింగ్ ప్రాక్టీస్ సెషన్‌లో పాల్గొన్నాను. రేంజ్ వద్ద మళ్లీ ఉండటం ఎప్పటిలాగే అద్భుతమైన అనుభూతి. బుల్స్‌ఐని (నిశానా గుండ్రాన్ని) తాకడం ఉత్సాహకరమైన అనుభవం' అని పేర్కొన్నారు. సజ్జనార్ తుపాకీతో ఫైరింగ్ చేస్తున్న ఫోటోలు సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి. ఆయన తన సిబ్బందితో సమానంగా ప్రాక్టీస్‌లో పాల్గొనడం పట్ల నెటిజన్లు ప్రశంసలు కురిపిస్తున్నారు.





# ట్రంప్ నోట అదే మాట

- భారత్-–పాక్ శాంతి నావల్లే..
- 8 విమానాల కూల్చివేత..
- ఇరు దేశాల మధ్య శాంతి నెలకొల్పింది నేనే
- వాణిజ్య ఒప్పందాలు రద్దు చేస్తానని బెదిరించడంతోనే ఇది సాధ్యమైంది
- కూల్చేసిన ఫైటర్ జెట్ల సంఖ్యను 7 నుంచి 8కి పెంచిన అమెరికా అధ్యక్షుడు

హైదరాబాద్, అఖండసూర్య

భారత్, పాకిస్థాన్ మధ్య యుద్ధాన్ని తానే ఆపానని, తనవల్లే ఇరు దేశాల మధ్య శాంతి నెలకొందని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మరోసారి వ్యాఖ్యానించారు. వాణిజ్య ఒప్పందాలను రద్దు చేస్తానని బెదిరించడంతోనే అణుశక్తి దేశాలైన భారత్, పాక్‌లు వెనక్కి తగ్గాయని పేర్కొన్నారు. అంతేకాకుండా, ఆ ఘర్షణలో కూల్చేసిన ఫైటర్ జెట్ల సంఖ్య ఏడు కాదని, ఎనిమిది అని కొత్త లెక్క చెప్పారు. బుధవారం మయామిలో జరిగిన అమెరికా బిజినెస్ ఫోరంలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు.

తాను అధ్యక్షుడయ్యాక ప్రపంచవ్యాప్తంగా ఎనిమిది ఘర్షణలను ఆపేశానని, అందులో భారత్‌పాక్ వివాదం కూడా ఒకటని ట్రంప్ చెప్పుకొచ్చారు. "నేను భారత్, పాకిస్థాన్‌లతో వాణిజ్య ఒప్పందాలపై చర్చలు జరుపుతున్నాను. అదే సమయంలో వారు యుద్ధానికి సిద్ధమవుతున్నారని ఓ పత్రికలో చదివాను. ఏడు విమానాలు కూల్చివేశారని, ఎనిమిదోది తీవ్రంగా దెబ్బతిందని తెలిసింది. అంటే దాదాపు 8 విమానాలు కూలిపోయాయి. ఇది యుద్ధమే అని గ్రహించాను. మీరు శాంతికి అంగీకరించకపోతే మీతో ఎలాంటి వాణిజ్య ఒప్పందాలు చేసుకోబోనని ఇరు దేశాలకు స్పష్టం చేశాను" అని ట్రంప్ వివరించారు.

తమ దేశాల వివాదానికి, వాణిజ్యానికి సంబంధం లేదని తొలుత ఇరు దేశాలు వాదించాయని ట్రంప్ తెలిపారు. "మీవి అణ్వస్త్ర దేశాలు. ఒకరితో ఒకరు యుద్ధం చేసుకుంటే మీతో నేను వ్యాపారం చేయను అని కరాఖండిగా చెప్పాను. ఆ మరుసటి రోజే ఇరు దేశాలు శాంతికి అంగీకరించాయని నాకు ఫోన్ వచ్చింది. అప్పుడు నేను 'థాంక్యూ, ఇప్పుడు వ్యాపారం చేద్దాం' అన్నాను. ఇదంతా సుంకాల వల్లే సాధ్యమైంది" అని ట్రంప్ చెప్పగానే సభికులు హర్షధ్వానాలు చేశారు.

అయితే, ట్రంప్ వాదనను భారత్ తీవ్రంగా ఖండించింది. అమెరికా ఎలాంటి మధ్యవర్తిత్వం వహించలేదని స్పష్టం చేసింది. జమ్మూకశ్మీర్‌లోని పహల్గామ్‌లో పాక్ ప్రేరేపిత ఉగ్రవాదులు 26 మంది పౌరులను చంపినందుకు ప్రతీకారంగా భారత్ 'ఆపరేషన్ సిందూర్' చేపట్టిందని గుర్తుచేసింది. మే 7న పాకిస్థాన్, పీవోకేలోని ఉగ్రవాద శిబిరాలపై దాడులు చేశామని, నాలుగు రోజుల పాటు జరిగిన దాడుల తర్వాత పాకిస్థాన్ కమాండర్లే కాల్పుల విరమణ కోసం భారత అధికారులను వేడుకున్నారని తెలిపింది. మే 10న కాల్పుల విరమణ అమల్లోకి వచ్చిందని వెల్లడించింది.

గతంలో కూడా ట్రంప్ ఇదే తరహా వ్యాఖ్యలు చేశారు. మే నెలలో ఇరు దేశాల మధ్య కాల్పుల విరమణకు అమెరికా మధ్యవర్తిత్వం వహించిందని ఆయన పదేపదే చెబుతున్నారు. నివేదికల ప్రకారం, ఇప్పటివరకు ట్రంప్ ఈ విషయాన్ని సుమారు 60 సార్లు ప్రస్తావించగా, ప్రతిసారీ భారత్ ఆయన వాదనను తోసిపుచ్చుతూ వస్తోంది.




# మేము సర్వేలు నమ్మడం లేదు

హైదరాబాద్, ప్రజాస్వరం

ఢిల్లీలో కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీల మధ్య రహస్య ఒప్పందం ఉందని కేంద్ర మంత్రి జీ. కిషన్‌రెడ్డి తీవ్ర విమర్శలు గుప్పించారు. సోమాజీగూడలోని ప్రెస్‌క్లబ్‌లో జరిగిన 'మీట్ ది ప్రెస్' కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. కేటీఆర్ అరెస్టు విషయంపై కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ నోరు మూయడం అనుమానాస్పదమని వ్యాఖ్యానించారు. రాష్ట్ర రాజకీయాల్లో కాంగ్రెస్, బీఆర్ఎస్ ఒకే నాణానికి రెండు వైపులని వ్యాఖ్యానిస్తూ, ఈ రెండు పార్టీలు ప్రజల ప్రయోజనాలను పక్కన పెట్టి పరస్పర ప్రయోజనాల కోసం పనిచేస్తున్నాయని ఆరోపించారు రేవంత్ రెడ్డి నాయకత్వంపై ఆయన తీవ్ర విమర్శలు చేశారు. "రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీలు ఏవీ నెరవేర్చలేదు. ఆయన మాటలకు విలువే లేదు. ప్రజలను మోసం చేయడంలో మాత్రమే ఆయన దిట్ట" అని కిషన్‌రెడ్డి ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ అభ్యర్థుల ఎంపిక గాంధీభవన్‌లో కాకుండా మజ్లీస్ కార్యాలయంలో జరిగిందని విమర్శిస్తూ, "ముస్లింల పట్ల అంత ప్రేమ ఉంటే అజారుద్దీన్‌కు టికెట్ ఎందుకివ్వలేదు? మంత్రి హోదా మాత్రమే ఎందుకు ఇచ్చారు?" అని ప్రశ్నించారు. రాష్ట్రంలో పోలీసులు బీజేపీ కార్యక్రమాలను అడ్డుకోవడం ప్రజాస్వామ్యానికి విరుద్ధమని కిషన్‌రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. "బోరబండలో బీజేపీ ర్యాలీకి అనుమతి నిరాకరించడం చాలా తప్పుడు నిర్ణయం. ఈ విషయాన్ని కేంద్ర ఎన్నికల సంఘం దృష్టికి తీసుకెళ్తాం" అని హెచ్చరించారు. రాష్ట్రంలో బీసీలకు తగిన ప్రాధాన్యం ఇవ్వలేదని కాంగ్రెస్‌ను విమర్శించారు. "బీసీల జనాభా 56 శాతం ఉన్నా, కాంగ్రెస్ కేవలం 32 శాతం టికెట్లు మాత్రమే ఇచ్చింది. మజ్లీస్ మెప్పు కోసం రేవంత్ అన్ని ప్రయత్నాలూ చేస్తున్నారు. ఆయన రాజకీయ భవిష్యత్తు పూర్తిగా మజ్లీస్‌పై ఆధారపడి ఉంది" అని అన్నారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గం అభివృద్ధి విషయంలో కాంగ్రెస్, బీఆర్ఎస్ రెండూ విఫలమయ్యాయని కిషన్‌రెడ్డి పేర్కొన్నారు. "జూబ్లీహిల్స్ వెనుకబాటుకు ఈ రెండు పార్టీలు బాధ్యత వహించాలి. కాంగ్రెస్ పార్టీ యాంటీ హిందూ విధానాలు అనుసరిస్తోంది. అయితే, ఈసారి ప్రజలు మార్పు కోరుకుంటున్నారు. బీజేపీ తరపున జరుగుతున్న ఉప ఎన్నికలో విజయంపై ఎలాంటి సందేహం లేదు. జూబ్లీహిల్స్ నుంచి ఖచ్చితంగా కమలం వికసిస్తుంది" అని ధీమా వ్యక్తం చేశారు. అలాగే బీఆర్ఎస్‌తో భవిష్యత్తులో ఎలాంటి పొత్తు ఉండదని స్పష్టం చేశారు. "మా పార్టీ స్పష్టమైన హిందుత్వ సిద్ధాంతంతో ముందుకు సాగుతుంది. ప్రజల నమ్మకం మాపై పెరుగుతోంది. ఈ ఎన్నికల్లో బీజేపీ గెలుస్తుంది. అది రాబోయే అసెంబ్లీ ఎన్నికలకు దిశానిర్దేశం చేస్తుంది" అని కిషన్‌రెడ్డి పేర్కొన్నారు.

# ఉప ఎన్నికపై ఏమాత్రం నిర్లక్ష్యం వద్దు

మొదటిపేజీ తరువాయి

దోహదం చేయడం వంటి పరిమాణాలను కలిగి ఉంటాయి. పోలింగ్ సమయం దగ్గర పడుతుండటం, ప్రతిపక్షాల దుష్ప్రచారాలు, స్థానిక సమస్యలు, ప్రచార వ్యూహాలు, సర్వే నివేదికలు వంటి అంశాలను సమీక్షిస్తూ, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మంత్రులందరికి ప్రత్యేక బాధ్యతలు అప్పగించారు. ఇంటింటికి వెళ్లి ప్రజలతో ప్రత్యక్షంగా కలవడం, ప్రభుత్వ పథకాల ప్రయోజనాలను వివరించడం, వారి సమస్యలను తెలుసుకోవడం వంటి చర్యలను మరింత వేగవంతంగా చేపట్టాలని సూచించారు. ఈ క్రమంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కేంద్రీకృతమైన సమీక్షా విధానాన్ని అవలంబించారు. క్షేత్ర స్థాయి పరిస్థితులు, ప్రజల అభిప్రాయాలు, స్థానిక సమస్యలు, పార్టీ ప్రచారం, ప్రత్యర్థుల వ్యూహాలు, దుష్ప్రచారాలు వంటి అంశాలపై తక్షణ సమీక్షలు నిర్వహిస్తున్నారు. ఇది స్థానిక రాజకీయ పరిస్థితులపై సకాలంలో దృష్టి పెట్టడం, పార్టీ చర్యలను సమయానికి అమలు చేయడం, ప్రజల అభిప్రాయాలను పరిగణలోకి తీసుకోవడంలో కీలక పాత్ర పోషిస్తుంది. సర్వే ఫలితాలు, క్షేత్ర స్థాయి మానిటరింగ్, స్థానిక నేతలతో అవగాహన, మంత్రుల ప్రత్యేక బాధ్యతలు, ఇంటింటి ప్రచారం వంటి అంశాలు, ఈ ఉప ఎన్నికలో పార్టీకి సహకరించే ఒక సమగ్ర వ్యూహ రూపకల్పనగా పరిగణించబడతాయి. సీఎం రేవంత్‌రెడ్డి స్వయంగా ప్రచార కార్యక్రమాల్లో పాల్గొనడం, రోడ్ షోలు, కార్నర్ సమావేశాల ద్వారా ప్రత్యక్షంగా ప్రజల సమస్యలను తెలుసుకోవడం, పార్టీ కార్యకర్తల ఉత్సాహాన్ని పెంపొందించడం, మరియు సమగ్ర మద్దతు ఏర్పడేలా చూడడం, జూబ్లీహిల్స్ ఉప ఎన్నికను కేంద్రీకృతంగా నిర్వహించడానికి దోహదపడుతుంది. రేవంత్‌రెడ్డి నాయకత్వంలోని ఈ సమీక్ష విధానం, పార్టీ అనేక స్థాయిలలో కచ్చితమైన సమన్వయానికి దోహదం చేస్తుంది. మంత్రులు, ఎమ్మెల్యేలు, సీనియర్ నాయకులు అందరూ తగిన విధంగా బాధ్యతలు పంచుకోవడం, ఇంటింటికి ప్రచారం చేయడం, ప్రజలకు ప్రభుత్వ పథకాలను చేరవేయడం వంటి చర్యలు, స్థానిక మద్దతును పెంపొందించడంలో కీలకం. ప్రతిపక్షాల దుష్ప్రచారాలకు సమయానికి ప్రతిస్పందించగల సామర్థ్యాన్ని ఈ వ్యూహం ఇస్తుంది. అంతేకాక, జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో సర్వేలు, స్థాయి నివేదికలు, క్షేత్ర స్థాయి మానిటరింగ్ వంటి అంశాలను చక్కగా పరిశీలించడం ద్వారా, పార్టీకి అవసరమైన మార్పులు, కార్యాచరణల సమయాన్ని నిర్ణయించడం సులభం అవుతుంది. ప్రతిపక్షాల వ్యూహాలను సమీక్షించడం, దుష్ప్రచారాలను ఎదుర్కోవడం, ఇంటింటికి ప్రచారం ద్వారా ప్రజలతో ప్రత్యక్ష సంబంధాలను బలోపేతం చేయడం, మరియు ప్రభుత్వ పథకాల ప్రయోజనాలను ప్రజలకు చేరవేయడం, ఈ ఉప ఎన్నికలో పార్టీ విజయానికి కీలకమైన అంశాలు. మొత్తానికి, జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నాయకత్వంలో పార్టీకి సమగ్ర వ్యూహం స్పష్టంగా కనిపిస్తుంది. ప్రతి నాయకుడు, మంత్రికి బాధ్యతలు, ఇంటింటికి ప్రచారం, ప్రజల సమస్యలపై అవగాహన, వ్యూహాత్మక సమీక్షలు వంటి అంశాలను సమర్థవంతంగా అమలు చేయడం, ఈ నియోజకవర్గంలో పార్టీ విజయానికి ప్రధాన భూమికను నింపేలా ఉంది. ఎన్నికల సమయానికి ఈ కృషి, ప్రజల మద్దతు పెంపు, వ్యూహాత్మక ప్రణాళికలు, పార్టీ ప్రతిష్టకు దోహదం చేస్తుందని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు.





# ప్రథమ స్థానం సాధించిన అనుశ్రీకి అభినందనలు

**దౌల్తాబాద్ నవంబర్ 6 (ప్రజాస్వరం):** సత్యసాయి సేవా సమితి సిద్దిపేట ఆధ్వర్యంలో జిల్లా స్థాయిలో జరిగిన కళాశాల వ్యాసరచన పోటీలో ప్రభుత్వ జూనియర్ కళాశాల దౌల్తాబాద్‌లో ఎంపీసీ ప్రథమ సంవత్సర విద్యార్థిని కుమారి అనుశ్రీ ప్రథమ స్థానాన్ని సాధించింది. ఈ విషయాన్ని కళాశాల స్టూడెంట్ కౌన్సిలర్, ఆంగ్ల ఉపన్యాసకుడు బి.శివకుమార్ తెలిపారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని కళాశాల ప్రిన్సిపాల్‌తో పాటు అధ్యాపక సిబ్బంది అనుశ్రీకి శుభాకాంక్షలు తెలిపారు. విద్యార్థులకు ఇలాంటి పోటీల్లో పాల్గొనే అవకాశాలు కల్పించి, ప్రతిభను వెలుగులోకి తీసుకురావడమే తమ లక్ష్యమని ఉపన్యాసకులు పేర్కొన్నారు.

# మోదీ యువతకు ఉద్యోగాల బదులు డేటా మత్తు ఇస్తున్నారు

మొదటిపేజీ తరువాయి

మోదీ భారత యువత ఉపాధిని లాక్కొని, దాన్ని చైనా యువతకు అప్పగించారని రాహుల్ ఆరోపించారు. "ఆయన మీ ఉపాధిని తీసివేసి చైనాకు ఇచ్చానని మీకు చెప్పరు. బీహార్ యువతను కార్మికులుగా మార్చేశారు" అని విమర్శించారు. మోదీ ప్రభుత్వంలో బీహార్ యువత ఉపాధి కోసం ఇతర రాష్ట్రాలకు వలస వెళ్లాల్సి వస్తోందని, అదే సమయంలో కొద్దిమంది బడా పారిశ్రామికవేత్తలు మాత్రమే లబ్ధి పొందుతున్నారని ధ్వజమెత్తారు. బీహార్ సీఎం నితీశ్ కుమార్ పై కూడా రాహుల్ విమర్శలు గుప్పించారు. ఆయన "రిమోట్ కంట్రోల్" ప్రధాని మోదీ చేతిలో ఉందని ఎద్దేవా చేశారు. బీహార్ అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో భాగంగా రాహుల్ ఈ వ్యాఖ్యలు చేశారు. "ఓట్ల దొంగతనాన్ని ప్రతిఘటించాలని, రాజ్యాంగాన్ని కాపాడాలని" యువ ఓటర్లకు ఆయన పిలుపునిచ్చారు. ఇండియా కూటమి అధికారంలోకి వస్తే ఉద్యోగాల కల్పన, విశ్వవిద్యాలయాల నిర్మాణం, ప్రపంచ స్థాయి నలందా విశ్వవిద్యాలయాన్ని పునరుద్ధరించి బీహార్ విద్యా వైభవాన్ని తిరిగి తీసుకొస్తామని హామీ ఇచ్చారు. "మేము మీ జేబుల్లో డబ్బు పెట్టాలనుకుంటున్నాం, బిలియనీర్ల జేబుల్లో కాదు" అని రాహుల్ స్పష్టం చేశారు. తమ మహాఘట్‌బంధన్ ప్రభుత్వం పేదలు, బడుగు బలహీన వర్గాలు, కార్మికుల కోసం పనిచేస్తుందని ఆయన భరోసా ఇచ్చారు.





# గత ప్రభుత్వంలో అవినీతి అరాచకం రాజ్యమేలాయి

మొదటిపేజీ తరువాయి


ఆర్థిక పరిస్థితి ఎన్నో ఇబ్బందుల్లో ఉన్నప్పటికీ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గత 20 నెలలుగా సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాలను సమర్థంగా కొనసాగిస్తున్నారని ప్రశంసించారు. రేవంత్ రెడ్డి పాలన కారణంగా పారిశ్రామికవేత్తలు రాష్ట్రం విడిచి వెళ్లిపోతున్నారంటూ కేటీఆర్ చేసిన వ్యాఖ్యలను తుమ్మల తీవ్రంగా ఖండించారు. ఇది పూర్తిగా అవాస్తవమని, రోజూ ఎందరో పారిశ్రామికవేత్తలు కొత్త పెట్టుబడులతో తెలంగాణకు వస్తున్నారని స్పష్టం చేశారు. బీఆర్ఎస్ నేతలు ఇటీవలి అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల ఫలితాలను గుర్తుంచుకోవాలని తుమ్మల హితవు పలికారు. "పదేళ్ల బీఆర్ఎస్ పాలనను చూసిన ప్రజలు ఆ పార్టీకి తగిన బుద్ధి చెప్పారు. అలాంటి వారికి కాంగ్రెస్ ప్రభుత్వం గురించి మాట్లాడే నైతిక అర్హత లేదు" అని ఆయన అన్నారు.



# అబద్ధాలు చెప్పడంలో బిఆర్ఎస్, బిజేపీ పోటీ

మొదటిపేజీ తరువాయి

రెహ్మత్‌నగర్ డివిజన్‌లో వివిధ పార్టీలకు చెందిన వందలాది మంది నాయకులు గురువారం మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి సమక్షంలో రెహమత్ నగర్ డివిజన్ ఇన్‌ఛార్జి కొలను హనుమంత్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. వీరికి కాంగ్రెస్ కండువాలు కప్పి మంత్రి గారు స్వాగతం పలికారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి మాట్లాడుతూ జూబ్లీహిల్స్‌లో ఉప ఎన్నిక కాంగ్రెస్ అభివృద్ధి, సంక్షేమానికి, బిఆర్ఎస్ అబద్ధాలకు మధ్య జరుగుతున్న యుద్ధమని ఆయన సరిపోల్చారు. గత పదేళ్లలో ఈ నియోజకవర్గాన్ని గాలికి వదిలేసిన బిఆర్ఎస్ ఇప్పుడు వేలాది కోట్లు ఖర్చు చేశామని చెప్పడం హాస్యాస్పదమని అన్నారు. అప్పుడు సాధ్యం కానిది ఇప్పుడు అవుతుందా? అని ప్రశ్నించారు. రెండేళ్లలో కాంగ్రెస్ చేసిన అభివృద్ధిలో భాగంగా ఇప్పుడు నియోజకవర్గంలో 400 కోట్ల రూపాయిల పనులు జరుగుతున్నాయని, 14వేల కొత్త రేషన్ కార్డులు వచ్చాయని, 8వేల మంది పేర్లు రేషన్ కార్డులలో చేరాయని మంత్రి పొంగులేటి గుర్తుచేశారు. రాష్ట్రంలో 10 లక్షల రేషన్ కార్డులు ఇచ్చామని తెలిపారు. కేంద్రమంత్రి కిషన్ రెడ్డి చేస్తున్న ఆరోపణలపై పొంగులేటి తీవ్రంగా స్పందించారు. తెలంగాణలో ప్రజలకు పంపిణీ చేస్తున్న సన్నబియ్యంలో సగం ఖర్చు కేంద్రానిదే అని కిషన్ రెడ్డి చెబుతున్నారని, అలాంటప్పుడు బిజెపి పాలిత రాష్ట్రాల్లో ఎందుకు సన్నబియ్యం ఇవ్వడం లేదని మంత్రి పొంగులేటి ప్రశ్నించారు. తెలంగాణ రాష్ట్రం ఆవిర్భావం నుంచి కూడా కేంద్రం వాటా పెరగడం లేదని లబ్ధిదారుల సంఖ్యను పెంచడం లేదని విమర్శించారు. పేదలు కూడా ధనవంతులు తిని బియ్యంతోనే అన్నం తినాలన్న సంకల్పంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో సన్న బియ్యం పంపిణీకి శ్రీకారం చుట్టామని అదే విధంగా రాష్ట్రంలో కొత్తగా 10 లక్షల కు పైగా రేషన్ కార్డులను ఇవ్వడం జరిగిందని అలాగే పది సంవత్సరాల నుంచి రేషన్ కార్డుల్లో పేరు నమోదు కోసం ఎదురుచూస్తున్న దాదాపు 13 లక్షల మంది పేర్లను రేషన్ కార్డులలో నమోదు చేశామని తెలిపారు. బిఆర్ఎస్, బిజేపీ చెప్పే అవాస్తవాలను ప్రజలు నమ్మేస్థితిలో లేరని, ఈనెల 11న జరిగే ఎన్నికలు, 14న జరిగే ఓట్ల లెక్కింపుతో వారికి బుద్ధి చెబుతారన్న నమ్మకాన్ని మంత్రి పొంగులేటి వ్యక్తం చేశారు.



# భారత మహిళా జట్టుతో ప్రధాని నరేంద్ర మోదీ భేటీ

మొదటిపేజీ తరువాయి

అందుకున్న అద్భుత క్యాచ్‌ను గుర్తు చేశారు. అప్పుడు హర్లీన్ నవ్వుతూ "సర్, మీ స్కిన్ ఎప్పుడూ మెరుస్తూ ఉంటుంది. మీ స్కిన్‌కేర్ రహస్యం ఏమిటి?" అని అడిగారు. ఈ ప్రశ్న విన్న వెంటనే మోదీతో పాటు అక్కడ ఉన్నవాళ్లంతా నవ్వేశారు. ప్రధాని చిరునవ్వుతో "నేను వాటి గురించి ఆలోచించను" అని సమాధానం ఇచ్చారు. ఈ సరదా సంభాషణ సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. ఈ సందర్భంగా జట్టు ప్రధాన కోచ్ అమోల్ మజుందార్ కూడా సరదాగా స్పందిస్తూ "చూశారా సర్, ఇలాంటి వారినే నేను డీల్ చేయాలి. అందుకే నా జట్టు వల్లనే నేను తెల్లబడిపోయాను" అని అన్నారు. భారత స్టార్ ఆల్‌రౌండర్ దీప్తి శర్మ వేయించుకున్న హనుమాన్ టాటూ గురించి కూడా ప్రధాని ప్రత్యేకంగా ప్రశ్నించారు. "హనుమంతుడి టాటూ ఉంది, అది ఎలా సాయపడింది?" అని అడగ్గా దీప్తి "నాకు హనుమంతుడంటే చాలా ఇష్టం. నేను ఎక్కువగా నమ్ముతా. అది నాకు వ్యక్తిగతంగా ధైర్యం ఇచ్చింది. మీరు ప్రసంగాల్లో చూపించే ప్రశాంతతను నేను నేర్చుకున్నా" అని చెప్పింది. అలాగే ఆసీస్‌తో జరిగిన సెమీఫైనల్ మ్యాచ్‌లో భావోద్వేగానికి గురైన జెమీమా రోడ్రిగ్స్‌ను కూడా ప్రధాని అడిగారు. దీనికి జెమీమా స్పందిస్తూ "గతంలో మేం ఆసీస్‌పై చాలా సార్లు దగ్గరగా వచ్చి ఓడిపోయాం. ఈసారి ఏ పరిస్థితుల్లోనూ జట్టును గెలిపించాలని నిర్ణయించుకున్నా. హర్మన్‌తో కలిసి భాగస్వామ్యం నిర్మించాం. ఆ తర్వాత దీప్తి, రిచా వేగంగా ఆడకపోయి ఉంటే గెలవలేకపోయేదాం. ఇది మొత్తం జట్టు కృషి ఫలితం" అని తెలిపారు. ప్రధాని మోదీతో ఈ భేటీ అనంతరం భారత మహిళా జట్టు రాష్ట్రపతి ద్రౌపది ముర్మును కూడా కలవనుంది. భారత మహిళా క్రికెట్ చరిత్రలో తొలిసారి వన్డే ప్రపంచకప్‌ను నెగ్గిన జట్టుతో ప్రధాని నరేంద్ర మోదీ భేటీ అవడం కేవలం సాంప్రదాయ సమావేశం కాదు. అది జట్టు కృషికి ఇచ్చిన గౌరవం, ఆటగాళ్ల వ్యక్తిత్వానికి ఇచ్చిన ప్రోత్సాహం, నాయకత్వం మరియు ప్రేరణ కలయికగా నిలిచింది. సాధారణంగా ప్రధాని భేటీల్లో మాటలు అధికారికంగా, సీరియస్‌గా ఉంటాయి. కానీ ఈసారి వాతావరణం పూర్తి భిన్నంగా కనిపించింది. ప్రతి ప్లేయర్‌తో మోదీ వ్యక్తిగతంగా మాట్లాడటం, వారిలోని మానవ కోణాన్ని గుర్తించడం ఈ భేటీని ప్రత్యేకంగా నిలిపింది. హర్మన్‌ప్రిత్ కౌర్ ఫైనల్ బంతిని తన దగ్గరే ఉంచుకున్న సంఘటనను ప్రధాని ప్రస్తావించటం, 2021లో హర్లీన్ డియోల్ చేసిన క్యాచ్‌ను గుర్తు చేయటం, ఇవన్నీ ఆయన ఆటపై ఉన్న పట్టు, మహిళా జట్టు విజయాలను ఎంత దగ్గరగా గమనిస్తారన్న దానికి నిదర్శనం. హర్లీన్ అడిగిన "సర్, మీ స్కిన్‌కేర్ రహస్యం ఏమిటి?" అన్న సరదా ప్రశ్నతో సీరియస్ మీటింగ్ ఒక్కసారిగా నవ్వుల వాతావరణంగా మారింది. ఈ ఒక్క సంఘటనలోనే యువతతో ప్రధాని కలసిపోగల శైలి స్పష్టమైంది. మోదీ కూడా "నేను వాటి గురించి ఆలోచించను" అంటూ మితమైన హాస్యంతో సమాధానం ఇవ్వడం ఆయన ఆత్మవిశ్వాసాన్ని చూపించింది.



# మేడ్చల్ రోడ్డు నిర్మాణ పనుల్లో వేగం పెంచేందుకు నడుంబిగించాలి

- **టీ ఆర్ పీ జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ నాగరాజు**

మేడ్చల్ (ప్రజా స్వరం) :

మేడ్చల్ పట్టణంలో ప్రమాదాలు అధికంగా జరుగుతున్నా అధికారులు పట్టించుకోవడం లేదని తెలంగాణ రాజ్యాధికార పార్టీ మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ నాగరాజు అన్నారు. 44 జాతీయరహదారిపై జరుగుతున్న బ్రిడ్జి నిర్మాణం, ఫ్లైఓవర్ నర్మాణ పనులు, నత్తనడకన జరుగుతున్నాయన్నారు. మేడ్చల్ బ్రిడ్జి పనులు ప్రారంభించినప్పటి నుంచి ఇప్పటివరకు పదుల సంఖ్యలో మంది చనిపోయా రని ఇన్ని ప్రమాదాలు జరిగిన వాటిని నివారించడానికి ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని ఆరోపించారు. ఇప్పటికే రోడ్డుపై గుంతలు ఏర్పడి దుమ్ము ధూళితో మేడ్చల్ పట్టణ ప్రజలంతా తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని వాపోయారు. అసంపూర్తిగ నిలిచిపోయిన నిర్మాణ పనుల వల్లే ప్రమాదాలు చోటు చేవాకుంటున్నాయని అన్నారు. అధికారంలో ఉన్న ప్రభుత్వం పెద్దలు, నాయకులు ప్రతిపక్షంలో ఉన్న నాయకులు వివిధ పార్టీల నాయకులు అందరు ఇన్ని ప్రామాదాలు జాపుగుతున్నా స్థానికులు పట్టించుకోకుండా చూసి చూడనట్టే వెళ్ళిపోతున్నారన్నారు. కొన్ని పార్టీలు ఇప్పటికే తన నిరసన కార్యక్రమాన్ని వినిపించడం జరిగిందని దీన్ని దృష్టిలో పెట్టుకొని భవిష్యత్తులో ఇలాంటి ప్రమాదాలు జరగకుండా ఉండాలని ఉద్దేశంతో రేపు ఉదయం 10 గంటలకు నిరసన కార్యక్రమం నిర్వహించెందుకు పిలుపునిస్తున్నామని మేడ్చల్ పట్టణ ప్రజలు అధిక సంఖ్యలో వచ్చి తమ ఆవేదనను తమ గొంతు ద్వారా ప్రభుత్వానికి వినిపించాల్సిన వసరం ఉందని టీ ఆర్ పీ మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ నాగరాజు విజ్ఞప్తి చేశారు.





# విజ్ఞాన వెలుగులో విరిసిన దౌల్తాబాద్ విద్యార్థులు

దౌల్తాబాద్ – నవంబర్ 6 (ప్రజాస్వరం)

శ్రీ సత్యసాయి సేవాసమితి ట్రస్ట్ ఆధ్వర్యంలో జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో విద్యార్థుల్లో విజ్ఞాన స్ఫూర్తి, పోటీ భావన పెంపొందించే లక్ష్యంతో క్విజ్ పోటీ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు చామకూర అనిల్ కుమార్ మాట్లాడుతూ, విద్యార్థులు పాఠ్యపుస్తకాలకే పరిమితం కాకుండా, సాధారణ జ్ఞానం, విజ్ఞాన శాస్త్రం, ప్రస్తుత పరిణామాలపై అవగాహన పెంపొందించుకోవాలని సూచించారు. ఈ పోటీకి ఐదు తరగతుల నుండి విద్యార్థులను వశిష్ట, భరద్వాజ, ద్రోణాచార్య, అగస్త్య, గౌతమ అనే ఐదు బృందాలుగా విభజించి పోటీ నిర్వహించారు.ఈ సందర్భంగా వశిష్ట బృందంకు చెందిన విద్యార్థులు వివేకానంద, అభిలాష్, రోహిత్, సాయి కృష్ణ, అజాం తమ ప్రతిభను చాటుకొని మొదటి బహుమతి సాధించారు.విజేతలకు ప్రశంసలు అందజేసిన ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ "పఠనం మాత్రమేగాక, తెలుసుకోవాలనే తపన ఉన్న విద్యార్థులే భవిష్యత్తు నాయకులు అవుతారు. ఇలాంటి పోటీలలో పాల్గొనడం ద్వారా ఆత్మవిశ్వాసం పెరుగుతుంది" అన్నారు.చైతన్యం కోసం సందేశం:విద్యార్థులు ప్రతిరోజు కొద్దిసేపైనా పత్రికలు చదవాలి, కొత్త విషయాలు తెలుసుకోవాలి, ఒకరితో ఒకరు సందేహాలు పంచుకోవాలి. తెలివి పంచుకుంటేనే ఎదుగుదల.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సత్యనారాయణ, గోవర్ధన్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, సంజీవ గౌడ్, కుమార్, హరికృష్ణ, మల్లేశం, మహేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

# మద్యం సేవించి వాహనాలు నడిపినందుకు మూడురోజుల జైలు శిక్ష

- **బేగంపేట ఎస్ఐ మహిపాల్ రెడ్డి.**

దౌల్తాబాద్ నవంబర్ 6 (ప్రజాస్వరం)

మద్యం సేవించి వాహనాలు నడిపితే చట్ట ప్రకారం చర్యలు తప్పవని, అలాగే మద్యం సేవించి వాహనం నడిపిన వ్యక్తికి మూడు రోజుల జైలు శిక్ష విధించడం జరిగిందని బేగంపేట ఎస్ఐ మహిపాల్ రెడ్డి తెలిపారు. గురువారం బేగంపేట ఎస్ఐ మహిపాల్ రెడ్డి సిబ్బందితో కలసి బేగంపేట పోలీస్ స్టేషన్ పరిదిలో వాహనాలు తనిఖీ చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వాహనాల తనిఖీలు భాగంగా పోలీస్ స్టేషన్ పరిధిలో వాహనాలు తనిఖీ చేస్తుండగా ఒక వ్యక్తి మద్యం సేవించి వాహనం నడుపుతుండగా పట్టుకొని బ్రీత్ ఎనలైజర్ తో తనిఖీ చేయగా శంపల్లి గ్రామం నార్కెట్ పల్లి మండలం నల్గొండ జిల్లాకు చెందిన మాగి సంపత్ మద్యం సేవించి పట్టుబడ్డాడు. అతడిని గజ్వేల్ జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ న్యాయమూర్తి స్వాతి గౌడ్ ముందు హాజరుపరచగా విచారణ చేసి నిందుతునికి 3 రోజుల జైలు శిక్ష, రూ. 500/ జరిమానా విధించడం జరిగిందన్నారు. ఎవరైనా వాహనదారులు మద్యం సేవించి వాహనాలు నడపవద్దని , మరియు రోడ్డు నిబంధనలు, ట్రాఫిక్ నిబంధనలు పాటించే వాహనాలు నడపాలని, రోడ్డు ప్రమాదాల నివారణ గురించి మాత్రమే ప్రతిరోజు డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్ట్ నిర్వహించడం జరుగుతుందన్నారు.



# అధ్వానంగా మారిన మేడ్చల్ రోడ్డు

మేడ్చల్ ప్రజాస్వరం

మేడ్చల్ పట్టణంలో జరుగుతున్న ఫ్లైవుర్ పనులు చాలా నెమ్మదిగా జరుగుతున్నాయని ఆ పనులు వేగంగా జరిగి త్వరగా పూర్తయ్యేలా కృషి చేయాల్సిన అవసరం ఎంతో ఉందని సమాజ సేవకులు , మాజీ ఎంపిటిసి ,బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర ముఖ్య నాయకులు మల్లికార్జున స్వామి అన్నారు. నిర్మాణ పనులు నెమ్మదిగా జరుగుతుండడంతో జాతీయ రహదారి పూర్తిగా ప్రమాదకరంగా మారిందని గుంతలు ఏర్పడి విపరీతంగా దుమ్ము దూళితో పాటు కంకర తేలి చాలా ప్రమాదంగా మారి రోడ్డు ప్రమాదాలకు కారణంగా మారింది అన్నారు. అధికారులను కలిసి రోడ్డు బాగు చేసుకునే బాధ్యత మనపై ఉందని అన్నారు. ప్రమాదాలను అరికట్టాల్సిన అవసరం ఎంతో ఉన్నందున రాజకీయాలకు అతీతంగా ప్రజా ప్రతినిధులు , నాయకులు, యువకులతో పాటు అందరూ కూడా దయచేసి అందుకు కృషి చేయాలని పిలుపునిచ్చారు పార్టీలకతీతంగా అందరూ కలిసి జాతీయ రహదారి అధికారులను మరియు ట్రాఫిక్ పోలీస్ శాఖ వారిని కలిసి సమస్యను వివరించి దాని పరిష్కారం కోసం కృషి చేయాల్సిన అవసరం ఎంతో ఉందని అన్నారు.

# అన్నదమ్ముల ఘర్షణతో ఒకరిపై కేసు నమోదు

- **బేగంపేట ఎస్సై మహిపాల్ రెడ్డి.**

**దౌల్తాబాద్ నవంబర్ 6 (ప్రజాస్వరం)**

కార్తీక పౌర్ణమి సందర్భంగా టపాసులు కాల్చడంతో ఆటో మీద నిప్పురవ్వలు పడ్డాయని అన్నదమ్ములు గొడవ పెట్టుకుని ఒకరిపై ఒకరు దాడి చేసుకున్న సంఘటన రాయపోల్ మండలం ఎల్కల్ గ్రామంలో బుధవారం రాత్రి చోటుచేసుకుంది. బేగంపేట పోలీసుల కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. మండలంలోని ఎల్కల్ గ్రామానికి చెందిన పిట్ల నర్సింలు బుధవారం రాత్రి 10:50 నిమిషలకు కార్తీక పౌర్ణమి సందర్భంగా టాపసులు కాల్చే సమయంలో ఒక నిప్పు రవ్వ అకస్మాత్తుగా అతని తమ్ముడు పిట్ల రమేష్ ఆటో పై పడింది. ఇట్టి విషయంలో ఇద్దరు అన్నదమ్ములు గొడవపెట్టుకొని పిట్ల నర్సింలు తన తమ్ముడు అయిన పిట్ల రమేష్ పై గడ్డపారతో దాడి చేయగా, పిట్ల రమేష్ తన అన్న పిట్ల నర్సింలు పై గొడ్డలితో దాడి చేశాడు. ఈ గోడవలో ఇద్దరికీ రక్తగాయలు అయ్యాయి. ఈ దాడి అనంతరం పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని బేగంపేట ఎస్ఐ మహిపాల్ రెడ్డి ఒక పకటనలో తెలిపారు.



# కొత్తపల్లి పెద్దమ్మ దేవాలయంలో చోరీ

**దౌల్తాబాద్ నవంబర్ 6 (ప్రజాస్వరం)**

పెద్దమ్మ దేవాలయంలో చోరికి పాల్పడిన సంఘటన రాయపోల్ మండలం కొత్తపల్లి పెద్దమ్మ ఆలయంలో చోటు చేసుకుంది. కొత్తపల్లి ముదిరాజ్ సంఘం వారు తెలిపిన వివరాల ప్రకారం కొత్తపల్లి గ్రామంలోని టెంకంపేట వెళ్లే దారిలో గల పెద్దమ్మ ఆలయంలో ప్రతిరోజు ఉదయం సాయంత్రం ఆలయంలో పూజలు నిర్వహిస్తారు. మంగళవారం సాయంత్రం ఆలయ పూజారి పూజ ముగించుకొని లైట్లు వేసి తాళం వేసి ఇంటికి వెళ్లారు. తిరిగి బుధవారం ఉదయం పూజ చేయడానికి వెళ్ళగా గేటు తాళాలు పగలగొట్టి ఉన్నాయి.లోపలికి వెళ్లి చూసేసరికి అమ్మవారి మెడలో ఉన్న 2.50 గ్రాముల బంగారు మంగళసూత్రం, మట్టెలు, హుండి చోరీకి పాల్పడినట్లు గుర్తించారు. అలాగే సీసీ కెమెరాల ఫుటేజ్ దొరకకుండా హార్డ్ డిస్క్ ఎత్తుకెళ్లారు. సుమారు రూ.15 వేల విలువగల నగలు, హుండీలోనే డబ్బులు దొంగలించినట్లు వారు తెలిపారు.



# హవేలి ఘనపూర్ లో తుపాకీ కలకలం

**మెదక్, నవంబర్ 6 (ప్రజాస్వరం ) :**

హవేలి ఘనపూర్ లో తుపాకీ కలకలం రేపింది. ఒక భూమి విషయంలో హైదరాబాద్ కి చెందిన హరినాథ్, హవేలి ఘనపూర్ కి చెందిన ఎల్లం మధ్య గొడవ జరిగింది. కోర్టు పరిధిలో కేసు ఉండటంతో పంట కోయడానికి ఎల్లం కోర్టు నుంచి అనుమతి తెచ్చుకున్నాడు. ఇదే విషయంలో ఎల్లం, హరినాథ్ మధ్య గొడవ జరుగుతుండగా గన్ తో హరనాథ్ అనుచరులు బెదరించారు. బాధితుడు గన్ లాక్కొని పోలీసులకు సమాచారం ఇచ్చాడు.ప్రత్యర్థులు అక్కడి నుంచి పరార్ అయ్యారు. చివరకు అది డమ్మీ గన్ గా పోలీసులు గుర్తించారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. ఘటనపై సీఐ జార్జ్ మాట్లాడుతూ ఘటన స్థలంలో లభ్యమైన గన్ ఒరిజినల్ కాదు డమ్మీ. ఒరిజినల్ గన్ లా ఉందని తెలిపారు. ఈ డమ్మీ గన్ నుంచి మంటలే వస్తాయి భూ వివాదం కారణంగా ఈ ఘటన జరిగింది. ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామన్నారు.






# సాయం కోసం ఎదురుచూపులు

**దౌల్తాబాద్, నవంబర్ 6 (ప్రజాస్వరం)**

దౌల్తాబాద్ మండలం ఉప్పరపల్లి గ్రామానికి చెందిన క్యారగారి రేణుక-గోపాల్ దంపతుల పెద్ద కుమారుడు హరికృష్ణ (వయసు సుమారు 20) కుటుంబ పోషణ కోసమే చదువును అర్ధాంతరంగా నిలిపి ఫ్లిప్‌కార్ట్ సంస్థకు సంబంధించిన కొరియర్ బాయ్‌గా పని చేసేవాడు. బుధవారం విధుల్లో ఉన్న సమయంలో మెదక్ జిల్లా చేగుంట మండలం కర్ణంపల్లి దేవాలయం సమీపంలో రహదారిపై అకస్మాత్తుగా వచ్చిన పశువు వాహనాన్ని ఢీకొనడంతో హరికృష్ణ తీవ్రంగా గాయపడ్డాడు.స్థానికులు వెంటనే స్పందించి 108 వాహనం ద్వారా తూప్రాన్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అక్కడి నుంచి పరిస్థితి విషమంగా ఉండటంతో ఆయన్ని మెదక్‌లోని ఆర్.వి.ఎం ఆసుపత్రికి తరలించి అత్యవసర చికిత్స అందిస్తున్నారు. గాయాలు తీవ్రంగా ఉండటంతో అధిక వ్యయంతో చికిత్స కొనసాగుతోంది. పేద కుటుంబం నేపథ్యం కారణంగా చికిత్స ఖర్చులు భరించలేని పరిస్థితి. కుటుంబ బాధలకు తోడు తల్లిదండ్రులు, ఇద్దరు చిన్న సహోదరులు కంటతడి పెట్టుకుంటూ హరికృష్ణ కోలుకోవాలని వేడుకుంటున్నారు.

**మనసున్న మహానుభావులు.....**

హరికృష్ణ ప్రాణాలను కాపాడేందుకు మిత్రులు, గ్రామస్థులు ప్రజలను వేడుకుంటున్నారు. అణచివేతలో ఉన్న కుటుంబానికి చేయూతగా సామాజిక బాధ్యతగా చిన్నా-పెద్దా సహాయం అందించాలని కోరుతున్నారు.ఆర్థిక సహాయం అందించవలసిన నంబర్:*గూగుల్ పే ఫోన్ పే : 9346332824 మీ చిన్న సహాయం ఒక జీవితాన్ని నిలబెడుతుంది.మనసులోని దయ ప్రాణాలకు ఆధారం అవుతుంది.

# కుకునూరుపల్లి జడ్పీ పాఠశాలను పరిశీలించిన కలెక్టర్

**సిద్దిపేట, నవంబర్ 6 (ప్రజాస్వరం )**

కుకునూరు పల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మధ్యాహ్న భోజన ప్రక్రియను జిల్లా కలెక్టర్ కె. హైమావతి క్షేత్రస్థాయిలో పరిశీలించారు వంట గదిలో ఆహార పదార్థాలను పరిశీలించారు మెనూ ప్రకారమే ఆలుగడ్డ టమాటా పప్పు, బిర్యాని రైస్ వండినట్లుగా వంట సిబ్బంది కలెక్టర్ కి తెలిపారు. ఆహార పదార్థాల నాణ్యత పరిశీలిస్తూ బిర్యాని మరియు కూరల్లో నాణ్యత పెంచాలని విద్యార్థులకు రుచికరంగా వండాలని వంట సిబ్బందిని ఆదేశించారు. పాఠశాలలో పిల్లల హాజరు బియ్యం వంట సరుకులు అందించాలని వంట ప్రక్రియను తనికి చెయ్యాలని ప్రిన్సిపల్ ను ఆదేశించారు. పాఠశాల లోపల వరండాలో ఉండకుండా, బయట మైదానంలో ఆకులు లో శుభ్రంగా లేదని పాఠశాల ఇంత అపరిశుభ్రంగా ఉంటే ఏం డ్యూటీ చేస్తున్నారని ప్రిన్సిపల్ స్కావెంజర్స్ పైన ఆగ్రహం



వ్యక్తం చేసి యాక్షన్ తీసుకోవాలని డి ఈ ఓ ను ఫోన్ ద్వారా ఆదేశించారు.కొండపాక మండలంలోని తిమ్మారెడ్డి పల్లి లో గల మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల మరియు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను జిల్లా కలెక్టర్ ఆకస్మిక సందర్శించి మధ్యాహ్న భోజన ప్రక్రియను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. వంట గదిలో బిర్యానీ, ఆలుగడ్డ టమాటా కూర చేసినట్లుగా వంట సిబ్బంది కలెక్టర్ కి తెలిపారు. పాఠశాలలో పిల్లల హాజరు బియ్యం వంట సరుకులు అందించాలని వంట ప్రక్రియను తనికి చెయ్యాలని ప్రిన్సిపల్ ను ఆదేశించారు. విద్యార్థులకు భోజనం, చదువు విషయంలో ఎలాంటి లోటు కలగకుండా చూసుకోవాలి. విద్యార్థులతో భోజన ప్రక్రియను పరిశీలిస్తూ అన్నం, కూర వదలకుండా తినాలని అన్నం పరబ్రహ్మ స్వరూపం అని సూచించారు. ఈ వయసులో బాగా తినాలని శారీరకంగా దృఢంగా ఉంటేనే మానసిక ఆరోగ్యం గా ఉంటారని తెలిపారు. అనంతరం ప్రాంగణంలోని అంగన్వాడీ కేంద్రాన్ని సందర్శించి పిల్లలకు పౌష్టికాహారం అందించాలని బాలింతలకు, పిల్లలకు అందించాల్సిన భోజనం, స్నాక్స్, బాలమృతం ఇతరత్ర అన్ని వసతులు కల్పించాలని సిబ్బందిని ఆదేశించారు.

# ప్రాణాలు తీసిన చీమల భయం

**మెదక్ నవంబర్ 6 ( ప్రజా స్వరం)**

చీమల ఫోబియాతో బాధపతుదున్న ఓ వివాహిత ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడిన ఘటన సంగారెడ్డి జిల్లాలో వెలుగు చూసింది. సమాచారంతో ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు మృతదేహాన్ని పరిశీలించారు. డెడ్‌బాడీ పక్కన దొరికిన సూసైడ్ నోట్‌ను స్వాధీనం చేసుకొని మృతదేహాన్ని పోస్ట్‌మార్టం నిమిత్తం హాస్పిటల్‌కు తరలించారు. ఘటనపై కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టారు. సూసైడ్ నోట్ ప్రకారం.. ఆమె చీమల ఫోబియా కారణంగానే ఆత్మహత్యకు పాల్పడినట్టు పోలీసులు నిర్ధారించారు.పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. సంగారెడ్డి జిల్లా అమీన్‌పూర్‌లోని శర్వా హోమ్స్‌లో శ్రీకాంత్, మనీషా (25) అనే దంపతులు తన కుమార్తెతో పాటు నివసిస్తున్నారు. అయితే మనీషా గత కొంతకాలంగా చీమలంటే తీవ్ర భయంతో (మైర్మెకోఫోబియా) బాధపడుతోంది. ఈ సమస్యను పరిష్కరించేందుకు మనీషా కుటుంబ సభ్యులు అమెను ఎన్నో హాస్పిటల్‌కు తిప్పారు. చాలా చోట్ల చికిత్స కూడా తీసుకున్నారు. కౌన్సిలింగ్స్ ఇప్పించారు. కానీ ఎలాంటి ఫలితం లేకపోయింది.దీంతో తీవ్ర మనస్తాపానికి గురైన



మనీషా మంగళవారం ఇంట్లో ఫ్యాన్‌కు ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడింది. సాయంత్రం విధుల నుంచి ఇంటికి వచ్చిన భర్త బెడ్‌రూమ్ లోపలి నుంచి గడియపెట్టి ఉండడం గమనించి స్థానికుల సహాయంలో డోర్‌ను బద్దలకొట్టాడు. లోపలికి వెళ్లి చూడగా రూమ్‌లో భార్య ఫ్యాన్‌కు ఉరివేసుకుని విగతజీవిగా కనిపించింది. అది చూసి భర్త కన్నీరుమున్నీరుగా విలపించాడు.ఇక స్థానికుల సమాచారంతో ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు మృతదేహాన్ని పరిశీలించారు. బాడీ పక్కనే ఉన్న సూసైడ్ నోట్‌ను స్వాధీనం చేసుకున్నారు. ఆ నోట్‌లో శ్రీ.. ఐయాం సారీ.. ఈ చీమలతో బ్రతకడం నావల్ల కావట్లేదు. అన్విని జాగ్రత్తగా చూసుకో.. అన్నవరం, తిరుపతి, ఎల్లమ్మ మొక్కులను తీర్చండి అని రాసుకొచ్చింది. ఈ నోట్ చదివిన కుటుంబ సభ్యులు కన్నీరు పెట్టుకున్నారు.ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నారు.



# మెడికల్ షాపులను తనిఖీ చేసిన డ్రగ్ ఇన్స్పెక్టర్ చంద్ర కళ

**నార్సింగి, నవంబర్ 6( ప్రజా స్వరం)**

నార్సింగి మండలంలో పలు మెడికల్ షాప్‌లను గురువారం డ్రగ్ ఇన్స్పెక్టర్ చంద్రకళ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా రికార్డులు, ఔషధాల నిలువ పలు విషయాల పై తనిఖీ చేశారు. అనంతరం చంద్రకళ మాట్లాడుతూ మండల కేంద్రం లోని 8 మెడికల్ దుకాణాలలో సమయాభావం వలన 4 దుకాణాలను తనిఖీ చేశామని, మిగతా దుకాణాలలో కూడా త్వరలోనే తనిఖీలు నిర్వహిస్తామని తెలిపారు. తనిఖీ చేసిన వాటిలో ఒక దుకాణంలో ఫార్మాసిస్ట్ లేకుండానే అమ్మకం చేస్తున్న విషయం నిర్ధారణ అయ్యిందని, మరో దుకాణంలో మందులు కొన్నట్టుగా రసీదు ఉన్నా స్టాక్ లేదని, సప్లయర్ వద్ద నుంచి రాలేదని నిర్వాహకుడు తెలిపినా దాని పై తగిన విధంగా చర్యలు తీసుకుంటామని అన్నారు. ఒక దుకాణంలో ఫార్మాసిస్ట్ లేకుండానే దుకాణం తెరిచి ఉంచారని చెప్పారు. మొత్తం మీద దుకాణాలలో రికార్డులు సరి పోయాయని, ఎక్స్పైర్ అయిన ఔషధాలు, నిషేధిత మందులు లభించలేదని అన్నారు. మెడికల్ షాప్ నిర్వహకులు తప్పనిసరిగా ప్రభుత్వం నిర్దేశించిన నియమాలు పాటించాలని, షెడ్యూల్ హెచ్ మందులు, యాంటీ బయోటిక్ వంటి మందులు డాక్టర్ చీటి లేకుండా ఇవ్వకూడదని, ఉల్లంఘించిన వారి పై సంభందిత చట్టాల ప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం తో పాటు దుకాణాన్ని సీజ్ చేయడం జరుగుతుందని డ్రగ్ ఇన్స్పెక్టర్ చంద్ర కళ హెచ్చరించారు.

# జూబ్లీ హిల్స్ లో మంత్రుల సతిమణుల ప్రచారం

**హైదరాబాద్, నవంబర్ 6 ( ప్రజాస్వరం ) :**

కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ గెలుపే లక్ష్యంగా పార్టీ నేతలు ఇంటింటా బొట్టు కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో మేయర్ గద్వాల్ విజయలక్ష్మి, మినిస్టర్ పొన్నం సతీమణి మంజుల, మినిస్టర్ వాకిటి శ్రీహరి సతీమణి లలిత, నవీన్ యాదవ్ సతీమణి వర్ష తదితరులు పాల్గొన్నారు.జూబ్లీహిల్స్ నియోజకవర్గం లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ గెలుపు కొరకై ఈ రోజు వెంకటగిరి లో డోర్ టు డోర్ ఇంటింటా బొట్టు పెట్టి ప్రచారం చేసారు



# రోడ్డుపై దాన్యం ఆరబోసిన రైతుపై కేసు నమోదు

**రామాయంపేట. 06 ( ప్రజా సర్వం )**

మెదక్ జిల్లా రామాయంపేట మండలం మండలంరోడ్డుపై దాన్యం ఆరబోసి రోడ్డు ప్రమాదానికి కారణమైన రైతుపై కేసు నమోదు చేసినట్లు రామాయంపేట ఎస్సై బాలరాజు తెలిపారు. గురువారం రాత్రి రామాయంపేట శివారు అక్కన్నపేట పరిసరాల్లో వరి ధాన్యం కుప్ప ఢీకొని ఆటో బోల్తా పడిన ఘటనపై విచారణ చేపట్టారు. రోడ్డుపై ధాన్యం ఆరబోసిన ఇప్ప మల్లేశం అనే రైతుపై కేసు నమోదు చేసినట్లు



ఆయన పేర్కొన్నారు. రోడ్లపై ధాన్యం ఆరబోస్తే చర్యలు తీసుకుంటామన్నారు.

# కనకయ్యకు కాంగ్రెస్ నేతల పరామర్శ




**దౌల్తాబాద్, నవంబర్ 6 (ప్రజాస్వరం) :**

అనారోగ్యంతో హైదరాబాద్‌లోని నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఐలపురం కనకయ్యను దౌల్తాబాద్ మండల కాంగ్రెస్ నాయకులు పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన ఆరోగ్య పరిస్థితిని తెలుసుకొని త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. పరామర్శించి న వారిలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు పడాల రాములు, ఉపాధ్యక్షుడు మద్దెల స్వామి, ఎస్సీ సెల్ అధ్యక్షుడు బండారు లాలు, టీపీసీసీ సోషల్ మీడియా రాష్ట్ర కార్యదర్శి గణేష్ పంచమి, యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి బాలశేఖర్ రెడ్డి తదితరులు ఉన్నారు.

### బీసీ రిజర్వేషన్ బిల్లుకు తెలంగాణ ఎంపీలు

# మద్దతు తెలిపాలి



- **జవహర్ నగర్ లో బీసీ జేఏసీ ఆధ్వర్యంలో మౌన దీక్ష**

**జవహర్ నగర్, నవంబర్ 6, ప్రజాస్వరం:**

రాష్ట్ర బీసీ జేఏసీ రాష్ట్ర వ్యాప్తంగా ఇచ్చిన మౌనదీక్షల పిలుపు మేరకు గురువారం జవహర్ నగర్ బీసీల ఐక్యవేదిక ఆధ్వర్యంలో జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని బాలాజీ నగర్ అంబేద్కర్ విగ్రహం వద్ద జవహర్ నగర్ బీసీలు మౌన దీక్షనున నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా బీసీ కుల సంఘాల చైర్మన్ కుందారం గణేష్ చారి, జవ హర్‌నగర్ మాజీ సర్పంచ్ కారింగుల శంకర్ గౌడ్,మేకల అయ్యప్ప వివిధ కుల సంఘాల అధ్యక్షులు మాట్లాడుతూ వచ్చే శీతాకాల సమావేశాల్లో 42% రిజర్వేషన్లు కేటాయిస్తూ బీసీ బిల్లును అమలు పరచడానికి తెలంగాణలో ఉండే పార్లమెంటు సభ్యులందరూ కృషి చేయాలని బీసీలకు మద్దతు ఇయ్యనియేడల వారి ఇండ్ల ముందు పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాలు చేపడతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో గౌరవ సలహాదారులు శ్రీకాంత్ యాదవ్,రాజు గౌడ్, శ్రీరాములు ,జవహర్ నగర్ బీసీల ఐక్యవేదిక కన్వీనర్ మారోజు సోమాచారి, వెంకటాచారి, బండకింది ప్రసాద్ గౌడ్, పాక దేవేందర్ బెస్త, రేగోటి సురేష్,శనిగారంనరసింహ, కాసోజు యాకచారి,నర్ర మహేష్,కేకే చారి,కే రాజు యాదవ్,బీసీ కుల సంఘాల అధ్యక్షులు పాల్గొన్నారు.



## జర్నలిస్టుల సమస్యలను విస్మరిస్తే...

# ఆందోళన బాట తప్పదు

- **టీయూడబ్ల్యూజే రాష్ట్ర కార్యవర్గ సమావేశం స్పష్టం**

**హైదరాబాద్ (ప్రజాస్వరం ) :**

గత ప్రభుత్వం మాదిరిగానే, ప్రస్తుత ప్రభుత్వం జర్నలిస్టుల సమస్యలను విస్మరిస్తే రాష్ట్ర వ్యాపితంగా ఆందోళన బాట తప్పదని తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టుల సంఘం (టీయూడబ్ల్యూజే) స్పష్టం చేసింది. శంకర్ పల్లి మండలంలోని పొద్దటూరులో ప్రగతి రిసార్ట్స్ లో గురువారం యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు కే. విరాహత్ అలీ అధ్యక్షతన జరిగిన రాష్ట్ర విస్తృత స్థాయి కార్యవర్గ సమావేశంలో, జర్నలిస్టుల ప్రధాన సమస్యలు, వాటి పరిష్కారంలో ప్రభుత్వం నుండి జరుగుతున్న జాప్యంపై కార్యవర్గం సుదీర్ఘంగా చర్చించింది. ప్రస్తుత ప్రభుత్వం అధికారాన్ని చేపట్టి దాదాపు రెండేళ్లు కావస్తున్నా, జర్నలిస్టుల సమస్యల పరిష్కారంపై దృష్టి సారించకపోవడం విచారకరమని సమావేశం అభిప్రాయపడింది. గత ప్రభుత్వం ఇలాంటి వైఖరినే అనుసరిస్తే గల్లీ నుండి ఢిల్లీ దాక తమ సంఘం లెక్కలేనన్ని ఉద్యమాలు చేపట్టిన విషయాన్ని సమావేశం గుర్తుచేసింది. జర్నలిస్టుల ప్రధాన సమస్యలైన ఇంటి స్థలాలు, ఆరోగ్య పథకం, అక్రెడిటేషన్ కార్డుల జారీ ప్రక్రియను వీలైనంత తొందరలో పరిష్కరించాలని సమావేశం ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. ఈ అంశంపై ఐజేయు జాతీయ అధ్యక్షులు, మీడియా అకాడమీ చైర్మన్ కే. శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ, జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం సానుకూలంగా ఉందన్నారు. ఇప్పటికే ఉన్నత స్థాయి సమావేశాలు నిర్వహించి సమస్యల పరిష్కారానికి చర్చించినట్లు ఆయన స్పష్టం చేసారు. ఫిబ్రవరి మాసం మొదటి వారంలో విజయవాడలో జరగనున్న ఇండియన్ జర్నలిస్ట్స్ యూనియన్ (ఐజేయు) జాతీయ ప్లీనరీని విజయవంతం చేసేందుకు సన్నాహాలు ప్రారంభమైనట్లు శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. అయితే ఈ ప్లీనరీ సందర్భంలో జనవరి మాసంలో రాష్ట్రంలో హైదరాబాద్, వరంగల్, కరీంనగర్ కేంద్రాల్లో సదస్సులు నిర్వహించేందుకు సమావేశం నిర్ణయించింది. మహాసభలు పెండింగులో ఉన్న జిల్లాల్లో జనవరి మొదటి వారంలోపు వాటిని పూర్తి చేయాలని సమావేశం నిర్ణయించింది.యూనియన్ నియమించిన ఆయా సబ్ కమిటీల సమావేశాలను త్వరలో నిర్వహించాలని సమావేశం నిర్ణయించింది. ఇటీవల జరిగిన హైదరాబాద్ ప్రెస్ క్లబ్ కార్యవర్గ ఎన్నికల్లో ఫ్రెండ్స్ ప్యానెల్ కు మద్దతు పలికి, ప్యానెల్ గెలుపు కోసం శ్రమించిన రాష్ట్ర అధ్యక్షులు కే. విరాహత్ అలీతో పాటు ఇతర నాయకులను కార్యవర్గం అభినందించింది. అలాగే ప్రెస్ క్లబ్ నూతన కార్యవర్గానికి సమావేశం శుభాకాంక్షలు తెలిపింది. గత కార్యవర్గ సమావేశం తర్వాత యూనియన్ చేపట్టిన వివిధ కార్యక్రమాలపై రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కే. రాంనారాయణ నివేదిక సమర్పించారు. ఇటీవలి కాలంలో రాష్ట్రంలో అకాల మరణం చెందిన 16మంది జర్నలిస్టులకు సమావేశం నివాళి అర్పిస్తూ, సంతాప సూచికగా మౌనం పాటించింది. రాష్ట్ర విస్తృత స్థాయి కార్యవర్గ సమావేశానికి ఆతిథ్యం ఇచ్చిన రంగారెడ్డి జిల్లా శాఖను సమావేశం కృతజ్ఞతలు తెలిపింది. ఈ సమావేశంలో ఐజేయు జాతీయ మాజీ అధ్యక్షులు, స్టీరింగ్ కమిటీ సభ్యులు దేవులపల్లి అమర్, ఎం.ఏ. మాజీద్, జాతీయ కార్యదర్శి వై. నరేందర్ రెడ్డి, జాతీయ కార్యవర్గ సభ్యులు కల్లూరి సత్యనారాయణ, రాష్ట్ర ఉపాధ్యక్షులు బి. సంపత్ కుమార్, గాడిపల్లి మధు గౌడ్, కార్యదర్శులు కొంపల్లి శ్రీకాంత్ రెడ్డి, జి. మధు గౌడ్, కోశాధికారి మోతె వెంకట్ రెడ్డి, రాష్ట్ర చిన్న, మధ్యతరగతి పత్రికల సంఘం అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు యూసుఫ్ బాబు, అశోక్ లతో పాటు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, 30 జిల్లాల అధ్యక్ష, కార్యదర్శులు పాల్గొన్నారు.



# ట్రాఫిక్‌పై అవగాహన కార్యక్రమం

**సిద్దిపేట, ( ప్రజాస్వరం ) :**

సిద్ది పేట ప్రభుత్వ జూనియర్ కాలేజీలో ట్రాఫిక్ అవగాహన కార్యక్రమం జరిగింది.ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ ఏసీపీ సుమన్ కుమార్, ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ ప్రవీణ్ కుమార్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా రాంపల్లి గ్రామానికి చెందిన పెద్దమనిషి బాల మల్లయ్య విద్యార్థులతో మాట్లాడుతూ. హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలి. హెల్మెట్ ధరించకపోవడం వల్ల చాలా మంది ప్రాణాలు కోల్పోతున్నారు. సీపీ విజయ్ కుమార్ ఆదేశాల మేరకు నేను మీ అందరికీ ఈ విషయాన్ని తెలియజేస్తున్నాను. అని అన్నారు.బాల మల్లయ్య మాట్లాడుతుండగా విద్యార్థులు శ్రద్ధగా వింటూ, ఆయన మాటలతో ఆకట్టుకుని, చప్పట్లతో ప్రాంగణం మార్మోగించడం గమనార్హం.ట్రాఫిక్ ఏసీపీ సుమన్ కుమార్ విద్యార్థులకు ట్రాఫిక్ నియమాలు, వాటి ప్రాముఖ్యత గురించి వివరించారు. ముఖ్యంగా కాలేజీ విద్యార్థులు చట్టబద్ధంగా లైసెన్స్ పొంది మాత్రమే వాహనాలు నడపాలని సూచించారు.ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ. ట్రాఫిక్ నియమాలను పాటించడం ప్రతి పౌరుడి బాధ్యత. చిన్న తప్పిదం కూడా ప్రాణ నష్టానికి దారితీసే అవకాశం ఉంది. కాబట్టి ప్రతి విద్యార్థి ట్రాఫిక్ రూల్‌స్‌ను గౌరవించి, ఇతరులకు కూడా అవగాహన కల్పించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కాలేజీ ప్రిన్సిపాల్ సత్యనారాయణ, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.






# రాష్ట్ర స్థాయి కళా ఉత్సవ్ పోటీలలో విద్యార్థి ప్రతిభ

**చిన్న శంకరంపేట, (ప్రజాస్వరం) :**

హైదరాబాదులోని రాజేంద్రనగర్ లో నిర్వహించిన 2025 రాష్ట్రస్థాయి కళాశాల పోటీలలో చిన్న శంకరంపేట మండల కేంద్రంలోని తెలంగాణ మోడల్ పాఠశాల విద్యార్థిని ఆర్తి చంద్ర 9 వ తరగతి విజువల్స్ ఆర్ట్స్ టుడి ఏకో పెయింటింగ్ లో కన్సోలేషన్ బహుమతి సాధించింది ఈ సందర్భంగా విద్యార్థినిని మోడల్ పాఠశాల ప్రిన్సిపల్ శ్రీవాణి,మరియు ఉపాధ్యాయ బృందం అభినందించారు.

# సత్యనారాయణ చిత్రపటానికి నివాళులు

**రామాయంపేట, ప్రజా సర్వం :**

మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్ రావు తండ్రి సత్యనారాయణ రావు దశ దినకర్మ గురువారం నార్సింగిలోని ఓం కన్వెన్షన్‌లో నిర్వహించారు. మాజీ డిప్యూటీ స్పీకర్ మెదక్ జిల్లా బీఆర్ఎస్ జిల్లా పార్టీ అధ్యక్షురాలు యం.పద్మా దేవేందర్ రెడ్డి హాజరై సత్యనారాయణ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.



**రామాయంపేట, (ప్రజా సర్వం) :**

మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్ రావు గారి తండ్రి సత్యనారాయణ రావు దశ దినకర్మ గురువారం నార్సింగిలోని ఓం కన్వెన్షన్‌లో నిర్వహించారు.ఈ దశ దినకర్మకు మెదక్ మాజీ ఎమ్మెల్సీ శేరి సుభాష్ రెడ్డి హాజరై తన్నీరు.సత్యనారాయణ రావు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈసందర్భంగా హరీశ్‌రావుతో పాటు వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు.



## కొండపోచమ్మ డెలివరీ కెనాల్

# నీటి విడుదల అపివేయాలి

**సిద్దిపేట,( ప్రజాస్వరం ) :**

కొండపోచమ్మ సాగర్ జలాశయం నుండి జగదేవ్ పూర్ మండలం, భువనగిరి ప్రాంతాలకూ విడుదల చేసే డెలివరీ కెనాల్ నీటి విడుదల ఆపివేయాలని జిల్లా కలెక్టర్ కె. హైమావతి నీటి పారుదల శాఖ అధికారులను ఆదేశించారు.డెలివరీ కెనాల్ గేట్ లలో సాంకేతిక లోపం తలెత్తడం వల్ల గేట్లు మూసివేత జరగడం లేదనీ నీటిపారుదల శాఖ అధికారులు తెలిపగానే జిల్లా కలెక్టర్ కె. హైమావతి డెలివరీ కెనాల్ పరిశీలించి ఇరిగేషన్ డిఈ, ఏఈ లు ప్రయత్నించిన మూతపడకపోగా ఈ సమస్యను జిల్లా ఇంచార్జ్ మంత్రి సమాచారం అందించగానే గురువారం జిల్లా కలెక్టర్ మరియు రాష్ట్ర నీటి పారుదల అధికారులు బృందం కొండపోచమ్మ సాగర్ జలాశయ డెలివరీ కెనాల్ ను పరిశీలించి మూసివేయడానికి కావలసిన ప్రణాళికను సిద్ధం చేసారు. సాంకేతిక లోపం గల కారణాలను గుర్తించి తక్కువ సమయంలో మూత పడేలా చర్యలు తీసుకోవాలని నీటి పారుదల శాఖ అధికారులను ఆదేశించారు. గేట్లు తెరవడానికి మరియు మూయడానికి భవిష్యత్ లో ఎలాంటి సమస్యలు తలెత్తకుండా చూసుకోవాలని తెలిపారు.





# అవినీతిని పై ఉక్కుపాదం

## జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్





**మెదక్ నవంబర్ 06 (ప్రజా స్వరం) :**

అవినీతిని అంతమొందించి జిల్లాలో పారదర్శకత పాలనే లక్ష్యంగా ముందుకు పోవాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అధికారులకు పిలుపునిచ్చారు. గురువారం మెదక్కలెక్టర్ కార్యాలయంలో నీ సమావేశ మందిరంలో జిల్లా అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ ఎవరైనా అధికారులు,లేదా వాళ్ల సిబ్బంది, అధికారులకు అవినీతి ఆలోచన ఉంటే విరమింప చేసుకోవాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ జిల్లా అధికారులకు సూచించారు. ప్రజల పట్ల ఉద్యోగులు జాలి కరుణ కలిగి ఉండి వృత్తిపట్ల నిబద్ధతగా ఉండాలన్నారు. పేదలను పీడించే అవినీతి ఉద్యోగుల భరతం పడతామన్నారు. ఉద్యోగులందరూ నీతి నియమాలు అలవర్చుకోవాలని సూచించారు. వీరి శాఖలో పేరుకు పోతున్న అవినీతిని కూకటి వేళ్లతో పెకలించడమే లక్ష్యంగా అధికారులందరూ సమన్వయంతో పని చేయాలన్నారు. ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధులు ప్రభుత్వ ఉద్యోగులేనని తెలిపారు. అధికారులందరూ ఏకధాటిగా అవినీతిపై ఉక్కు పాదం మోపాలన్నారు. రాష్ట్రంలో అవినీతి రహిత మెదక్ జిల్లాగా తీర్చిదిద్దాలని అధికారులకు సూచించారు. అనంతరం అవినీతి పై ఉద్యోగులతో ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో జెడ్పి సీఈఓ ఎల్లయ్య, డి ఆర్ డి ఏ శ్రీనివాసరావు, జిల్లా రెవెన్యూ అధికారి భుజంగారావు, మెదక్ ఆర్డీఓ రమాదేవి ఉన్నారు.

# కాంగ్రెస్ పార్టీ ప్రజలను మోసం చేసే పార్టీ

- **ఓట్ల కోసం, సీట్ల కోసం, వాళ్లు ఎంత దిగజారడానికైనా సిద్ధమే**
- **బీజేపీకి జూబ్లీహిల్స్‌లో పది వేల ఓట్లే కంటే ఎక్కువ వస్తే మంత్రి పొన్నం రాజీనామా చేయాలు**
- **జూబ్లీహిల్స్‌లో తీర్పు భారతీయ జనతా పార్టీ పక్షాన నిలుస్తుంది**
- **బిజెపి ఎస్సీ మోర్చా జాతీయ కార్యదర్శి ఎస్. కుమార్**



**హైదరాబాద్, నవంబర్ 6 ( ప్రజాస్వరం ) :**

కాంగ్రెస్ పార్టీ ప్రజలను మోసం చేసే పార్టీ. ఓట్ల కోసం,సీట్ల కోసం,వాళ్లు ఎంత దిగజారడానికైనా సిద్ధమేనని బిజెపి ఎస్సీ మోర్చా జాతీయ కార్యదర్శి ఎస్. కుమార్ విమర్శించారు. భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి రాణి రుద్రమతో కలిసి మాట్లాడారు. ప్రజలను ఆకట్టుకునేందుకు ఆకాశాన్నే చేతిలో పెడతామని చెబుతారు, కానీ వాస్తవంలో మాట నిలబెట్టుకోరు. హామీలు ఇవ్వడమే వాళ్ల లక్ష్యం - కాని అమలు మాత్రం శూన్యమన్నారు.గత అసెంబ్లీ ఎన్నికల్లో 'డిక్లరేషన్ల' పేరుతో వివిధ వర్గాల ప్రజలను మభ్యపెట్టి అధికారంలోకి వచ్చాక అమలు చేయకుండా మోసం చేశారు.మహిళల కోసం మహిళా డిక్లరేషన్, దళితుల కోసం దళిత డిక్లరేషన్, రైతుల కోసం కిసాన్ డిక్లరేషన్, యువత కోసం యువ డిక్లరేషన్ అంటూ... ప్రతి వర్గానికి అనేక హామీల వర్షం కురిపించారు. కానీ ఇప్పుడు ఆ డిక్లరేషన్లు అన్నీ ఎక్కడున్నాయి? మాయమైపోయాయి... మసకబారిపోయాయి... ప్రజలకు చేసిన వాగ్దానాలు బుట్టదాఖలయ్యాయి.ఓట్లు, సీట్లు దక్కించుకున్న తర్వాత కాంగ్రెస్ పార్టీకి ఆ హామీల విలువ మరిచిపోయింది. ఇదే వాళ్ల నిజ స్వరూపమని దుయ్యబట్టారు.

**మాటలు గొప్పగా, పనులు సున్నా!**

ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను ఈరోజు గుర్తు చేసుకునే ప్రయత్నం కూడా చేయడం లేదు. దళితులకు సంబంధించిన హామీలు... ప్రతి కుటుంబానికి రూ. 12 లక్షల ఆర్థిక సహాయం ఇస్తామని చెప్పారు. విద్యార్థులు 10వ తరగతి పాస్ అయితే రూ.10,000, డిగ్రీ పూర్తయితే రూ.50,000, ఆపై ఉన్నత విద్య కోసం రూ.1 లక్షతో పాటు ప్రాజెక్టులు,పరిశోధనల నిమిత్తం మరో రూ.5 లక్షలు ఇస్తామని మాటలు చెప్పారు.. ప్రకటనలు గుప్పించారు. ఈ హామీల్లో ఒక్కటీ నెరవేరలేదు.

**కాగితం మీద మాత్రమే ఉన్న 'దళిత డిక్లరేషన్' – ప్రజల జీవితాల్లో మాత్రం శూన్యం!**

ఇప్పుడు జూబ్లీహిల్స్ ఉపఎన్నికల సందర్భంలో మళ్లీ కాంగ్రెస్ పార్టీ అదే పాత నాటకం మొదలుపెట్టింది.రెండేళ్ల క్రితం ఇచ్చిన హామీలు అమలు చేయకపోయినా, మళ్లీ అదే వాగ్దానాలతో పేద ప్రజలను మోసం చేయడానికి ప్రయత్నిస్తున్నారు. ఇంతలోనే కాంగ్రెస్ మంత్రుల మాటలే వాళ్ల మోసాన్ని బయట పెడుతున్నాయి. మొన్ననే మంత్రి పొన్నం ప్రభాకర్ తమ అసలు స్వరూపాన్ని బయటపెట్టారు. నూతన పెళ్లి చేసుకున్న పేదింటి ఆడబిడ్డలకు తులం బంగారం ఇవ్వలేం... మేము హామీ ఇచ్చేనాటికి తులం బంగారం ధర 50 వేలే... అంటూ చేతులెత్తేశారు. ప్రజలకు ఇచ్చిన మాటల విలువ బంగారం రేటుతో కొలుస్తారా? ఇంకా దామోదర్ రాజనర్సింహ కూడా పత్రిక ప్రకటనలో అంగీకరించారు —— "తొందరపడి హామీలు ఇచ్చామని.ఒక పార్టీ హామీలను తాము తప్పుగా ఇచ్చామని మంత్రులు స్వయంగా చెబుతున్నారు! ఇదే కాంగ్రెస్ పాలన, ఇదే వాళ్ల స్థాయి.ఇంకా మరోవైపు, బిల్లుల చెల్లింపుల పేరుతో మంత్రులు ఒకరిపై ఒకరు ఫిర్యాదులు చేసుకునే స్థాయికి దిగజారిపోయారు. ప్రభుత్వ అంతర్గత కలహాలతో చివరికి సీఎంఓకి పిలిపించి మాట్లాడించే పరిస్థితి వచ్చింది.

**తెలంగాణ ప్రజలందరూ గమనించాలి**

ఇది ప్రభుత్వం కాదు, ఇది కలహాల, కల్పిత హామీల,మోసాల ప్రభుత్వ.ప్రజలను మోసం చేసిన ఈ కాంగ్రెస్ ప్రభుత్వానికి తగిన బుద్ధి చెప్పే సమయం వచ్చేసింది.కాంగ్రెస్ ప్రభుత్వం ఏం చేస్తుందో తెలంగాణ ప్రజలు ఒక్కసారి ఆలోచించాలి. మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడారు —— "బీజేపీకి జూబ్లీహిల్స్‌లో పది వేల ఓట్లే వస్తాయి" అంటూ విమర్శలు చేస్తున్నారు.పొన్నం ప్రభాకర్.. మీరు చెప్పిన మాటకు కట్టుబడి ఉండండి. పది వేలకంటే ఎక్కువ ఓట్లు వస్తే,మీరు మీ మంత్రి పదవికి రాజీనామా చేస్తారా? ఆ మాటకు మీరు బహిరంగంగా సమాధానం చెప్పాలి.భారతీయ జనతా పార్టీని అవహేళన చేయడం అంటే, ప్రజల తీర్పును అవహేళన చేసినట్టే. ప్రజలే నిర్ణయిస్తారు ఎవరు గెలుస్తారో —— మీ అంచనాలు, మీ పంచాంగ జోష్యాలు కాదు! మీరు బీజేపీని తక్కువ చేసి మాట్లాడటానికి ముందు, మీ సొంత సర్వే రిపోర్టులు చూడండి.జూబ్లీహిల్స్‌లో కాంగ్రెస్ పార్టీకి వ్యతిరేకత ఎంత ఉందో మీ నాయకులే చెబుతున్నారు. ఈ సారి జూబ్లీహిల్స్‌లో భారతీయ జనతా పార్టీ అభ్యర్థి బ్రహ్మాండమైన విజయాన్ని సాధించబోతున్నారు. ఎందుకంటే ప్రజలు అన్నీ గమనించారు.. అంతకుముందు 10 సంవత్సరాల బీఆర్ఎస్ పాలన, గత రెండు సంవత్సరాల కాంగ్రెస్ పాలన – రెండూ అస్తవ్యస్తంగా ఒకే దారిలో నడుస్తున్నాయి. ఇప్పటికైనా కాంగ్రెస్ నాయకులు చిలక జోష్యాలు, పంచాంగ అంచనాలు మానేయాలి. ప్రజలే తుది తీర్పు చెబుతారు.ఆ తీర్పు భారతీయ జనతా పార్టీ పక్షాన నిలుస్తుందన్నారు.



# హనుమాన్ దేవాలయంలో చోరీ

**పెద్దేముల్, నవంబరు 6(ప్రజాస్వరం):**

మండల కేంద్రంలోని హనుమాన్ దేవాలయంలో గుర్తు తెలియని వ్యక్తులు భక్తులు వేస్తున్న డబ్బులను దొంగలించారు. హుండీ నుంచి డబ్బులు చోరీ చేశారు. గ్రామస్తులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. దొంగలను పట్టుకొని కఠినంగా శిక్షించాలని గ్రామస్తులు కోరారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

# మాదకద్రవ్యాలు వద్దు ఆరోగ్యం ముద్దు

- **జిల్లా అదనపు కలెక్టర్ నగేష్**

**చిన్న శంకరంపేట, నవంబర్ 6 (ప్రజాస్వరం) :**

మత్తు పదార్థాలకు దూరంగా ఉంటూ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని మత్తుపదార్థాలు విక్రయించిన కొనుగోలు చేసిన చట్టరీత్యా చర్యలు తీసుకోబడతాయని జిల్లా అదనపు కలెక్టర్ నగేష్ అన్నారు, చిన్న శంకరంపేట మండల కేంద్రంలోని రాధా స్మెల్టర్స్ ఐరన్ పరిశ్రమ మరియు మలాని ఫోమ్స్ పరిశ్రమలలో మాదక ద్రవ్యాల నిర్మూలన కోసం అవగాహన కార్యక్రమాన్ని పరిశ్రమల జిల్లా అధికారి ప్రకాష్ ఆధ్వర్యంలో నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మెదక్ జిల్లా అదనపు కలెక్టర్ నగేష్ హాజరై మాదకద్రవ్యాల వాడకం వాటి వల్ల జరిగే అనర్థాలపై అవగాహన కల్పించారు, అనంతరం మాదకద్రవ్యాల నిరోధక ప్రతిజ్ఞ చేయించారు మాదకద్రవ్యాల పై జరుగుతున్న పోరాటంలో క్రియాశీల భాగస్వామిని అవుతానని వారితో ప్రతిజ్ఞ చేయించారు ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ నగేష్,రాధా స్మెల్టర్ పరిశ్రమ వైస్ ప్రెసిడెంట్ రవీందర్ సింగ్, మలాని ఫోమ్స్ పరిశ్రమ జనరల్ మేనేజర్ ప్రవీణ్ కుమార్ లు మాట్లాడుతూ డ్రగ్స్ రహిత జీవనశైలిని అనుసరిస్తూ ఏ ఒక్కరు కూడా డ్రగ్స్ బారిన పడకుండా ఉండడానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని మత్తు పదార్థాలకు దూరంగా ఉంటూ తమ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని వారు సూచించారు, గంజాయి తోపాటు ఇతర మత్తు పదార్థాలు అమ్మిన కొనుగోలు చేసిన అక్రమ రవాణా చేసిన ఆ వ్యక్తులకు సంబంధించిన సమాచారాన్ని అధికారులకు తెలియజేయాలని డ్రగ్స్‌ర్హిత సమాజం కోసం ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని వారు తెలిపారు, డ్రగ్స్ కు బానిసలు అయితే తమ ఆరోగ్యంతో పాటు కుటుంబ సభ్యుల ఆరోగ్యం కూడా క్షీణిస్తుందని దీనితోపాటు ఆర్థికపరమైన సమస్యలు కూడా కలుగుతాయని కాబట్టి ఎవరు కూడా డ్రగ్స్ కు బానిసలు కాకూడదని వారు తెలిపారు ఈ కార్యక్రమంలో పరిశ్రమల జిల్లా అధికారి ప్రకాష్, రాధాస్మెల్టర్ పరిశ్రమ జీఎం ప్రభాత్ కుమార్ గుప్త, పరిశ్రమ వైస్ ప్రెసిడెంట్ రవీందర్ సింగ్, రమేష్, మలాని ఫోమ్స్ పరిశ్రమ సీనియర్ జనరల్ మేనేజర్ అనుపం భరద్వాజ్, జనరల్ మేనేజర్ ప్రవీణ్ కుమార్, డిప్యూటీ జనరల్ మేనేజర్ భవాని శంకర్, హెచ్ఆర్ పృథ్వీ రాజ్, తో పాటు పరిశ్రమల సిబ్బంది కార్మికులు పాల్గొన్నారు.








## ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో కనీస మౌలిక వసతులు కల్పించాలిఏఐవైఎఫ్

- **జిల్లా అధ్యక్షులు ఎల్లంకి మహేష్**

**వలిగొండ,నవంబర్ 6(ప్రజాస్వరం):**

యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం అఖిల భారత యువజన సమాఖ్య ఏఐవైఎఫ్ జిల్లా సమితి పిలుపు మేరకు ఈరోజు వలిగొండ ,వేములకొండ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు సందర్శన అనంతరం ఈ సందర్భంగా సందర్శించి ప్రధానంగా వలిగొండ మండలంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో 24 గంటల వైద్య సదుపాయం ఆసుపత్రిగా ఉన్నది. ఇందులో ఇద్దరు మెడికల్ డాక్టర్ లు ఉండాలి. ఉన్నది ఒకే డాక్టర్ అది కూడా దాదాపు 8 నెలలుగా డిప్యూటేషన్ పైన విధులు కొనసాగిస్తున్నారు వాచ్మెన్, అటెండర్ లేక ఇబ్బందులు పడవలసి వస్తుంది. వెంటనే పూర్తిస్థాయి సిబ్బందిని నియమించాలని అన్నారు. కాంట్రాక్ట్ పద్ధతిలో ఉన్న సిబ్బందిని రెగ్యులరైజ్ చేయాలని అన్నారు . అన్ని రకాల మందులు అందించాలని కుక్క,కోతి,పాము కాటు వ్యాక్సిన్లు అందుబాటులో ఉంచాలని కోరుతూ, మెరుగైన డయాగ్నిస్ట్ పరికరాలను, బెడ్స్ పెంచాలని ఏఐవైఎఫ్ వలిగొండ మండల సమితి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు ఎల్లంకి మహేష్,ఏఐవైఎఫ్ మండల అధ్యక్ష కార్యదర్శులు మారోజు నరసిమాచారి,సుద్దాల సాయికుమార్,సహాయ కార్యదర్శి గుండెగాని నాగరాజ్,సలిగంజి కృష్ణకుమార్,సోమేష్,ప్రవీణ్, తదితరులు పాల్గొన్నారు.




## బీసీలకు 42 శాతం రిజర్వేషన్ పై ప్రజాసంఘాల మౌన దీక్ష

- **రాజకీయ ప్రజాసంఘాల ఐక్యవేదిక డిమాండ్**

**వలిగొండ,నవంబర్ 6(ప్రజాస్వరం):**

యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం బీసీలకు 42 శాతం రిజర్వేషన్ సాధన కోసం మిలటెంట్ ఉద్యమాలకు సిద్ధం కావాలని వలిగొండ మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద గురువారం రాజకీయ ప్రజాసంఘాల ఆధ్వర్యంలో మౌన దీక్ష చేపట్టారు బీసీల ఉద్యమానికి రాజకీయాలకు అతీతంగా కలసి రావాలని వారు డిమాండ్ చేశారు. హక్కుల సాధన కోసం తాడోపేడో తేల్చుకోవడానికి బీసీ సోదరులు అవసరమైతే త్యాగాలకు సిద్ధపడాలని వారన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ సంఘం మండల అధ్యక్షులు సాయిని యాదగిరి .అధ్యక్షత వహించగా సిపిఎం మండల కార్యదర్శి సిర్పంగి స్వామి. గాజుల ఆంజనేయులు. మెరుగు వెంకటేశం. ఈర్లపల్లి ముత్యాలు, నానచర్ల రమేష్, సిపిఐ మండల సహాయ కార్యదర్శి ఎల్లంకి మహేష్ .నాయకులు బొడిగె సుదర్శన్ సుద్దాల సాయికుమార్ . బీసీ నాయకులు వేల్పుల యాద మల్లయ్య ఉద్యమకారుడు జోగు అంజయ్య . ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు పల్లెర్ల రామచందర్ బిఎస్పి నాయకులు గుండు కృష్ణ గౌడ్ చేగురి అజయ్ పట్నం బాలయ్య పబ్బు స్వామి సెట్టయ్య. కొండూరు సత్తయ్య తదితరులు పాల్గొన్నారు.



# విశాఖలో జీరో వేస్ట్ సదస్సు

- **ప్రతిష్టాత్మకమైన ఈ సదస్సు విశాఖ చరిత్రలో చారిత్రాత్మకంగా నిలిచిపోతుంది.**
- **పర్యావరణహితంగా ఏర్పాట్లను తీర్చిదిద్దండి.**
- **స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ చైర్మన్ కొమ్మారెడ్డి పట్టాభిరామ్.**

**విశాఖపట్నం,నవంబర్ 6(ప్రజాస్వరం):**

దేశంలోనే మొట్టమొదటి జీరో వేస్ట్ కార్యక్రమంగా సిఐఐ భాగస్వామ్య సదస్సు విశాఖలో నిర్వహించడం జరుగుతుందని, విశాఖ చరిత్రలో చారిత్రాత్మకంగా ఇది నిలిచిపోతుందని, పర్యావరణహితంగా సదస్సు ఏర్పాట్లను నిర్వహించాలని స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ చైర్మన్ కొమ్మారెడ్డి పట్టాభిరామ్ పేర్కొన్నారు. గురువారం ఆయన ఆంధ్ర యూనివర్సిటీ గ్రౌండ్లో ఏర్పాటు చేస్తున్న సిఐఐ భాగస్వామ్య సదస్సు ఏర్పాట్లను క్షుణ్ణంగా పరిశీలించి , మౌలిక సదుపాయాలు ఏర్పాట్లలో నిర్వాహకులకు పలుసూచనలు చేశారు .

అనంతరం జీవీఎంసీ ప్రధాన కార్యాలయం సమావేశ మందిరంలో నగర మేయర్ పీలా శ్రీనివాసరావు, జీవీఎంసీ అదనపు కమిషనర్ డి.వి. రమణమూర్తి, ఇతర అధికారులతో కలిసి సమీక్షా సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విశాఖ వేదికగా నవంబర్ 14,15వ తేదీలలో ప్రతిష్టాత్మకంగా నిర్వహించనున్న సిఐఐ భాగస్వామ్య సదస్సు ఏర్పాట్లను ఆంధ్ర యూనివర్సిటీ గ్రౌండ్ ప్రాంగణంలో స్వయంగా పరిశీలించడం జరిగిందన్నారు. ఇప్పటికే రాష్ట్ర ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి, మున్సిపల్ శాఖ మంత్రి ,ఇతర మంత్రులు విదేశాలలో పర్యటించి పెట్టుబడులకు ఉత్తమ కంపెనీలను స్వయంగా ఆహ్వానించారన్నారు. సదస్సులో పాల్గొనేందుకు దేశ విదేశాల నుండి 3 వేల మంది అతిధులు ,ప్రతినిధులు విశాఖ నగరానికి వస్తున్నారని, 10 లక్షల కోట్ల రూపాయలు పెట్టుబడులుగా రానున్నాయని, తద్వారా 7 లక్షల 50వేల మంది యువతకు ఉద్యోగ ఉపాధి కల్పన జరుగునన్నారు . ఈ మహా సదస్సు ఏర్పాటులకు జీవీఎంసీ యంత్రాంగం ఒక నెల రోజులు ముందు నుండే అహర్నిశలు శ్రమిస్తూ అభివృద్ధి పనులను, సుందరీకరణ పనులను త్వరితగతిన పూర్తి చేస్తున్నందుకు, జీరో వెస్ట్ మోడల్లో సిఐఐ భాగస్వామ్య సదస్సు 2025 నిర్వహణకు జీవీఎంసీ యంత్రాంగం సర్వం సిద్ధం గా ఉన్నందుకు చైర్మన్ అభినందనలను తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ఆశయ సాధనే లక్ష్యంగా ఆంధ్ర రాష్ట్రాన్ని స్వచ్ఛత దిశగా అభివృద్ధి చేసేందుకు ఏడాదికాలం నుండి ప్రతినెల మూడవ శనివారం స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణ ఆంధ్ర కార్యక్రమాలు నిర్వహిస్తూ ప్రజలలో పరిశుభ్రత ,స్వచ్ఛతపై అవగాహనను కల్పించి స్వచ్ఛ ఆంధ్ర లక్ష్యాలను చేరుకున్నామని చైర్మన్ తెలిపారు. ఆ దిశగా ఈ మహత్తర కార్యక్రమాన్ని దేశంలోనే మొట్టమొదటిసారిగా నూతన ఆరంభంగా విశాఖ చరిత్రలో నిలిచిపోయేందుకు, ఈ సదస్సును పూర్తిగా "జీరో వేస్ట్" మోడల్ కార్యక్రమంగా ధ్రువీకరిస్తూ నిర్వహిస్తున్నట్లుగా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తెలిపారని చైర్మన్ తెలిపారు. ఈ సదస్సును పర్యావరణ పరిరక్షణ దిశగా వినూత్న పద్ధతిలో " జీరో వేస్ట్ మోడల్ " కార్యక్రమంగా నిర్వహించనున్నామన్నారు. సదస్సు లో ఉత్పత్తి అయ్యే అన్ని రకాల వ్యర్థాలను 100 శాతం రీసైకిల్ చేసి పునర్వినియోగం చేయనున్నారని, ఈ కార్యక్రమానికి సంబంధించి జీవీఎంసీ, స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ , సిఐఐ (కాన్ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ ఇండస్ట్రీ) లతో సాంకేతిక సహకారంతో సమగ్ర సర్క్యులర్ ఎకానమీ విధానాన్ని అమలు చేస్తోందన్నారు. ఉత్పత్తి అయ్యే ఏ వ్యర్థమూ పర్యావరణంలోకి విడుదల కాకుండా, అన్ని ఘన, ద్రవ మరియు బయోడిగ్రేడబుల్ వ్యర్థాలను శాస్త్రీయ పద్ధతిలో ప్రాసెస్ చేసి పూర్తిగా రీసైకిల్ చేయనున్నామని, సదస్సు ప్రాంగణంలోనే ఆన్ సైట్ కంపోస్టు ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. ఘన వ్యర్థాలను కొనుగోలు చేసేవారికి అందించనున్నామన్నారు. ఈ వినూత్న కార్యక్రమం ఒక రోల్ మోడల్ గా దేశవ్యాప్తంగా సుస్థిర ఈవెంట్ నిర్వహణకు కొత్త ప్రమాణాన్ని నెలకొల్పి, విశాఖపట్నాన్ని మోడల్ గ్రీన్ సిటీగా నిలబెట్టడమే లక్ష్యమని తెలిపారు. చారిత్రాత్మకమైన పార్ట్నర్షిప్ సమ్మిట్ గా ఇది చరిత్రలో నిలిచిపోతుందని ఆయన అన్నారు. ఇకపై ఎటువంటి కార్యక్రమాలు అయినా జీరో వేస్ట్ కార్యక్రమాలుగా రాష్ట్రమంతటా నిర్వహించేలా రాష్ట్ర ముఖ్యమంత్రి తెలిపారని , స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ ఆ దిశగా కార్యాచరణ చేపట్టిందన్నారు. ఈ సదస్సులో ప్లాస్టిక్ వస్తువులను వినియోగించకుండా పర్యావరణహితమైన వస్తువులనే వినియోగించాలని , గాజు, క్లే బాటిల్ లను, రాగి పిండితో తయారుచేసిన టీ కప్పులను, తదితర బయో డీగ్రెడబుల్ వస్తువులనే వినియోగించాలని , జీరో వేస్ట్ కార్యక్రమంగా ధ్రువీకరించినందున ప్రతి ఒక్కరూ జీరో వేస్ట్ అని రూపొందించిన బ్యాడ్జీలను ధరించాలని, ఆ బ్యాడ్జీలు సదస్సులో ఒక మంచి గుర్తింపుకు చిహ్నంగా ఉంటాయని నిర్వాహకుల ప్రతినిధులకు చైర్మన్ సూచించారు. సదస్సు ప్రాంగణంలో ఫ్లెక్స్ బ్యానర్ లకు బదులుగా క్లాత్ బ్యానర్లు, డిజిటల్ స్క్రీన్స్, సమాచారం కొరకు క్యూఆర్ కోడ్ పద్ధతిని వినియోగించాలని , పార్కింగ్ స్థలంలో నీటి ట్యాంకర్ తో కూడిన టాయిలెట్లను, మంచినీటి సరఫరా, డంపర్ బిన్ లు, తదితర మౌలిక సదుపాయాలలో ఏర్పాట్లలో లోపాలు లేకుండా పటిష్ట చర్యలు చేపట్టాలని ప్రధాన వైద్యాధికారి డాక్టర్ ఇ ఎన్ వి నరేష్ కుమార్ కు చైర్మన్ ఆదేశించారు. అనంతరం సదస్సులో ఉపయోగించకూడని పర్యావరణానికి హాని కలిగించే వస్తువులు, ఉపయోగకరమైన పర్యావరణహితమైన వస్తువులు పై ఢిల్లీ నుండి వచ్చిన ప్రతినిధులు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా ఈ కార్యక్రమంలో వివరించారు. అనంతరం నగర మేయర్ పీలా శ్రీనివాసరావు మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం సిఐఐ భాగస్వామ్య సదస్సును విశాఖ వేదిక నిర్వహించడం ఎంతో గర్వకారణమని, ముఖ్యమంత్రి విశాఖ నగరానికి ఎంతో ప్రాధాన్యతను ఇస్తున్నందుకు సంతోషాన్ని వ్యక్తం చేస్తూ, అలాగే సిఐఐ భాగస్వామ్య సదస్సు దేశంలోనే మొట్టమొదటి జీరో వేస్ట్ కార్యక్రమంగా నిర్వహించడం చరిత్రలోనే నిలిచిపోతుందని పేర్కొన్నారు. అనంతరం వారిరువురూ కలిసి అదే ప్రాంగణంలో పత్రికా సమావేశం నిర్వహించి పై విషయాలను వివరించారు. ఈ సమీక్షా సమావేశంలో జీవీఎంసీ పర్యవేక్షక ఇంజనీర్ గోవిందరావు, సహాయ వైద్యాధికారులు డాక్టర్ కిరణ్ కుమార్, రవికుమార్, నొవోటల్ జనరల్ మేనేజర్ లక్ష్మి , ఇతర జీవీఎంసీ అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## అసెంబ్లీకే రాని కేసీఆర్.. రెండేళ్లలో అధికారంలోకి ఎలా వస్తారు?

**తెలంగాణ బ్యూరో, ప్రజాస్వరం :**

అసెంబ్లీకే రాని కేసీఆర్.. రెండేళ్లలో అధికారంలోకి ఎలా వస్తారని రహదారులు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనే హైదరాబాద్ నగరం సమగ్ర అభివృద్ధి జరిగిందన్నారు. ఇవాళ లక్షలాది మంది ఐటీ ఉద్యోగులు ఉన్నారంటే దానికి అంకురార్పణ చేసింది కాంగ్రెస్ పార్టీనేనని పేర్కొన్నారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక సందర్భంగా గురువారం నిర్వహించిన ప్రచార కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి.. మీడియాతో మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో నిర్మించిన ఓఆర్ఆర్ను ఎన్నికల ముందు రూ.7వేల కోట్లకు గత భారత రాష్ట్ర సమితి ప్రభుత్వం అమ్ముకుందని ఆరోపించారు. కేటీఆర్ తీవ్ర ఒత్తిడిలో ఉన్నారని ఎద్దేవా చేశారు. ఆయన సోదరి కవిత అడిగిన ప్రశ్నలకు సమాధానం చెప్పాలన్నారు. మొదటి ఐదేళ్లు కాళేశ్వరం పేరిట, ఆ తర్వాత ధరణి పేరుతో భారత



రాష్ట్ర సమితి రాష్ట్రాన్ని దోచుకుందన్నారు. ఆ సొమ్ము పంచుకునే విషయంలోనే కల్వకుంట్ల కుటుంబంలో వాటాల పంచాయతీ నడుస్తుందని విమర్శించారు. కేటీఆర్ సెంటిమెంట్ మాటలు నమ్మి మోసపోతే.. ఆ తరువాత గోస పడతారని, ప్రజలు ఆలోచించాలని కోరారు. సీఎం రేవంత్ రెడ్డి, మంత్రులు.. అంతా కలిసి సమష్టిగా ఇక్కడ అభివృద్ధి చేయాలని నిర్ణయించామని వెల్లడించారు.

## స్పెషల్ లోక్ అదాలత్ గోడ పత్రిక విడుదల

**వనపర్తి,నవంబర్ 6(ప్రజాస్వరం):**

జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో జాతీయ లోక్ అదాలత్ గోడ పత్రికను గురువారం జిల్లా కేంద్రంలో విడుదల చేశారు. జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి సీనియర్ సివిల్ జడ్జ్ వి రజని గోడ పత్రికను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 15 నవంబర్ 2025న జరగబోయే స్పెషల్ లోక్ అదాలత్ గురించి ప్రజలకు అవగాహన కల్పించేందుకు, కక్షిదారులకు సమాచారం అందించేందుకు ప్రజా స్థలాల్లో, ప్రభుత్వ కార్యాలయాల్లో ఈ గోడ పత్రికలను ప్రదర్శించనున్నట్లు తెలిపారు.కార్యక్రమంలో చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ బాలయ్య,డిప్యూటీ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ కృష్ణయ్య,అసిస్టెంట్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ రఘు,పారా లీగల్ వాలంటీర్ బాలరాజు తదితరులు పాల్గొన్నారు.




# బెస్ట్ అగ్రీ సైన్స్ ఆధ్వర్యంలో మొక్కజొన్న రైతు సదస్సు







**రంగారెడ్డి, ప్రజాస్వరం :**

రంగారెడ్డి జిల్లా హేమాడి గ్రామంలోగురువారం బెస్ట్ అగ్రీ సైన్స్ ప్రైవేట్ లిమిటెడ్ వారి బెస్ట్ 2751 మొక్కజొన్న రకంపై అవగాహన సదస్సు నిర్వహించారు. రంగారెడ్డి జిల్లా కంపెనీ ప్రతినిధి వీ శ్రీను ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా శ్రీను మాట్లాడుతూ.. బెస్ట్ 2751 రకం వల్ల పొందే లాభాలను వివరించారు. ఈ రకం అధిక వర్షాలను తట్టుకొని అధిక దిగుబడులు ఇస్తుందని చెప్పారు. ఈ అవగాహన సదస్సుకు వివిధ గ్రామాల రైతులు హాజరయ్యారు. డీలర్ శ్రీ లక్ష్మి నరసింహ సీడ్స్ అండ్ ఫెస్టిసైడ్స్, ఫర్టిలైజర్స్, సబ్ డీలర్ శ్రీ తిరుమల ఫర్టిలైజర్ నర్సింహులు పాల్గొని సదస్సును విజయవంతం చేశారు. ఈ సందర్భంగా కొందరు రైతులు మాట్లాడుతూ.. తాము ఈ రకమే సాగుచేస్తామని చెప్పారు.

## ఆంధ్రా అమ్మాయిలకు కొత్త ఆశాకిరణం..
# స్ఫూర్తిదాయకం శ్రీ చరణి ప్రస్థానం



- **2025 మహిళల క్రికెట్ ప్రపంచకప్‌ను గెలుచుకున్న భారత జట్టు**
- **విజయంలో కీలక పాత్ర పోషించిన కడప అమ్మాయి, స్పిన్నర్ శ్రీ చరణి**
- **టోర్నమెంట్‌లో 14 వికెట్లు పడగొట్టి సత్తా చాటిన చరణి**
- **ఆమె అంకితభావాన్ని, పట్టుదలను కొనియాడిన కోచ్‌లు**
- **ఆంధ్రాలో యువ క్రీడాకారిణులకు స్ఫూర్తిగా నిలిచిన శ్రీ చరణి**

**స్పోర్ట్స్, (ప్రజాస్వరం)**

భారత మహిళల క్రికెట్ జట్టు సుదీర్ఘ నిరీక్షణకు తెరదించుతూ 2025 ప్రపంచకప్‌ను ముద్దాడింది. ఈ చారిత్రక విజయంలో ఏపీలోని వైఎస్ఆర్‌కడప జిల్లాకు చెందిన లెఫ్ట్ ఆర్మ్ స్పిన్నర్ ఎన్. శ్రీ చరణి కీలక పాత్ర పోషించారు. చిన్న పట్టణం నుంచి వచ్చి దేశానికి ప్రాతినిధ్యం వహించాలనే ఎందరో యువ క్రీడాకారులకు ఆమె తన అద్భుత ప్రదర్శనతో స్ఫూర్తినిచ్చారు. ఈ మెగా టోర్నీలో ఆడిన మొత్తం 9 మ్యాచ్‌లలో శ్రీ చరణి 4.96 ఎకానమీ రేటుతో 14 వికెట్లు పడగొట్టారు. తద్వారా భారత జట్టులో రెండో అత్యధిక వికెట్లు తీసిన బౌలర్‌గా, టోర్నమెంట్‌లో నాలుగో స్థానంలో నిలిచారు. ముఖ్యంగా ఆస్ట్రేలియాతో జరిగిన మ్యాచ్‌లలో (3/41, 2/49), ఫైనల్‌లో దక్షిణాఫ్రికాతో జరిగిన మ్యాచ్‌లో (1/48) కీలక వికెట్లు తీసి జట్టు విజయంలో తన వంతు పాత్ర పోషించారు. మిడిల్ ఓవర్లలో పరుగులను కట్టడి చేస్తూ ప్రత్యర్థులపై ఒత్తిడి పెంచడంలో ఆమె వ్యూహం అద్భుతంగా ఫలించింది. ఈ ఏడాది ఢిల్లీ క్యాపిటల్స్ తరఫున డబ్ల్యూపీఎల్‌లో అరంగేట్రం చేసిన ఆమె, అతి తక్కువ సమయంలోనే ప్రపంచ వేదికపై తనదైన ముద్ర వేశారు.

**కోచ్‌ల ప్రశంసల వర్షం**

శ్రీ చరణి ఎదుగుదలలో కీలక పాత్ర పోషించిన ఆమె కోచ్‌లు విక్రమ్ కుమార్ వర్మ, శ్రీనివాస్ రెడ్డి తమ ఆనందాన్ని పంచుకున్నారు. "ఆమెను నేను తొలిసారి విజయవాడ క్యాంపులో చూశాను. బంతి చేతిలో ఉంటే చాలు, బౌలింగ్ చేయడానికి ఎంతో ఉత్సాహం చూపేది. ఆమెలోని ఆ పట్టుదలే ఆమెను ఈ స్థాయికి చేర్చింది. ఆమెకు బేసిక్స్ బలంగా ఉన్నాయి. మేం కేవలం గేమ్ ప్లాన్, పేస్ వేరియేషన్ వంటి వ్యూహాలపై శిక్షణ ఇచ్చాం. ఆమె చాలా వేగంగా నేర్చుకుంటుంది" అని ఆంధ్ర అండర్23 మహిళల జట్టు కోచ్‌గా పనిచేసిన విక్రమ్ కుమార్ గుర్తుచేసుకున్నారు. మరో కోచ్ శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ.. "ఆమె శ్రమ, క్రమశిక్షణ అమోఘం. ప్రాక్టీస్ సెషన్‌లో బౌలింగ్ చాలు అని చెప్పినా వినేది కాదు. అదనంగా బౌలింగ్ చేస్తూ తన నైపుణ్యానికి పదును పెట్టేది. గ్రౌండ్‌కు అందరి కంటే ముందుగా వచ్చి, అందరికంటే చివరగా వెళ్లేది. ఆమెలోని ఈ అంకితభావమే ఆమెను ప్రపంచకప్ విజేతగా నిలబెట్టింది" అని తెలిపారు. ఒకప్పుడు డిఫెన్సివ్ బౌలర్‌గా ఉన్న చరణి, ఇప్పుడు జట్టుకు అవసరమైనప్పుడు వికెట్లు తీసే అటాకింగ్ బౌలర్‌గా మారిందని వారు కొనియాడారు.

**ఆంధ్రాలో కొత్త స్ఫూర్తి**

శ్రీ చరణి విజయం కేవలం క్రికెట్ మైదానానికే పరిమితం కాలేదు. ఆంధ్రాలో ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లోని అమ్మాయిలకు ఆమె ఒక రోల్ మోడల్‌గా నిలిచారు. చదువుకే పరిమితం అనుకునే ఎన్నో కుటుంబాలు ఇప్పుడు క్రీడలను కూడా ఒక కెరీర్‌గా చూసేందుకు ఆమె విజయం దోహదపడుతుందని కోచ్‌లు అభిప్రాయపడ్డారు. ఆమె సాధించిన ఘనతతో ఏపీలోని జూనియర్ క్రీడాకారుల్లో కొత్త ఉత్సాహం నెలకొంది. లెజెండరీ స్పిన్నర్ రవిచంద్రన్ అశ్విన్ వంటి దిగ్గజాల నుంచి ప్రశంసలు అందుకోవడం ఆమె ప్రతిభకు నిదర్శనం. భవిష్యత్తులో భారత జట్టుకు శ్రీ చరణి ప్రధాన స్ట్రైక్ బౌలర్‌గా ఎదుగుతుందని, ఆమె విజయ

# కుప్పకూలిన ఆసీస్..
## నాలుగో టీ20లో భారత్ ఘన విజయం

- **48 పరుగుల తేడాతో గెలిచి సిరీస్‌లో 2-1 ఆధిక్యం**
- **భారత బౌలర్ల ధాటికి 119 పరుగులకే కుప్పకూలిన ఆసీస్**
- **చివరి 28 పరుగులకే 7 వికెట్లు కోల్పోయిన కంగారులు**
- **వాషింగ్టన్ సుందర్‌కు మూడు, అక్షర్, దూబేలకు చెరో రెండు వికెట్లు**

**స్పోర్ట్స్, (ప్రజాస్వరం)**

ఆస్ట్రేలియాతో జరిగిన నాలుగో టీ20 మ్యాచ్‌లో భారత జట్టు అద్భుత ప్రదర్శనతో అదరగొట్టింది. టీమిండియా బౌలర్ల ధాటికి ఆసీస్ బ్యాటింగ్ లైనప్ పేకమేడలా కూలిపోయింది. ఫలితంగా సూర్య సేన 48 పరుగుల భారీ తేడాతో ఘన విజయం సాధించింది. ఈ గెలుపుతో ఐదు మ్యాచ్‌ల సిరీస్‌లో భారత్ 21 ఆధిక్యంలోకి దూసుకెళ్లింది. క్వీన్స్‌లాండ్‌లో జరిగిన ఈ మ్యాచ్‌లో మొదట బ్యాటింగ్ చేసిన భారత్, నిర్ణీత 20 ఓవర్లలో 8 వికెట్ల నష్టానికి 167 పరుగులు చేసింది. ఓపెనర్ శుభ్‌మన్ గిల్ 46 పరుగులతో టాప్ స్కోరర్‌గా నిలిచాడు. మరో ఓపెనర్ అభిషేక్ శర్మ (28), కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ (10 బంతుల్లో 20), అక్షర్ పటేల్ (21), శివమ్ దూబే (22) పరుగులతో జట్టుకు గౌరవప్రదమైన స్కోరును అందించారు. అనంతరం 168 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన ఆస్ట్రేలియా, భారత బౌలర్ల ధాటికి నిలవలేకపోయింది. ఒక దశలో పటిష్ఠంగానే కనిపించిన ఆసీస్, ఆ తర్వాత వరుసగా వికెట్లు కోల్పోయి పరాజయం పాలైంది. ముఖ్యంగా చివరి 28 పరుగుల వ్యవధిలోనే 7 వికెట్లు కోల్పోయి 119 పరుగులకే ఆలౌట్ అయింది. భారత బౌలర్లలో వాషింగ్టన్ సుందర్ చివర్లో మూడు కీలక వికెట్లు పడగొట్టగా, ఆల్‌రౌండ్ ప్రదర్శన చేసిన అక్షర్ పటేల్, శివమ్ దూబే చెరో రెండు వికెట్లు తీసి ఆసీస్ పతనంలో కీలక పాత్ర పోషించారు. అలాగే అర్ష్‌దీప్ సింగ్, బుమ్రా, వరుణ్ చక్రవర్తి తలో వికెట్ పడగొట్టారు.



కెప్టెన్‌గా సూర్యకుమార్ యాదవ్ తీసుకున్న నిర్ణయాలు కూడా భారత్ విజయానికి దోహదపడ్డాయి. బౌలింగ్ మార్పులు, డీఆర్ఎస్ కాల్స్‌లో అతను చూపిన చురుకుదనం ఫలితాన్నిచ్చింది. సిరీస్‌లో మరొక మ్యాచ్ మిగిలి ఉండగా, భారత్ సిరీస్ కైవసం చేసుకునేందుకు అడుగు దూరంలో నిలిచింది.



## ప్రపంచకప్ 'స్టార్' రిచా ఘోష్‌కు ఘన సన్మానం..
## బంగారు బ్యాట్, బంతితో సన్మానించనున్న గంగూలీ

- **మహిళల ప్రపంచకప్ విజయంలో కీలక పాత్ర పోషించిన రిచా ఘోష్**
- **కోల్‌కతాలోని ఈడెన్ గార్డెన్స్‌లో ఘనంగా సన్మానించనున్న క్యాబ్**
- **గంగూలీ, జులన్ గోస్వామి సంతకాలతో ఉన్న బంగారు బ్యాట్, బాల్ బహూకరణ**
- **రిచా ప్రతిభ, స్ఫూర్తి అసాధారణం అని ప్రశంసించిన సౌరవ్ గంగూలీ**

**స్పోర్ట్స్, (ప్రజాస్వరం)**

భారత మహిళల క్రికెట్ జట్టు 2025 ప్రపంచకప్ గెలవడంలో కీలక పాత్ర పోషించిన వికెట్ కీపర్‌బ్యాటర్ రిచా ఘోష్‌కు సొంత గడ్డపై అరుదైన గౌరవం లభించనుంది. బెంగాల్‌కు చెందిన ఈ యువ క్రీడాకారిణిని క్రికెట్ అసోసియేషన్ ఆఫ్ బెంగాల్ (క్యాబ్) ఘనంగా సత్కరించేందుకు ఏర్పాట్లు పూర్తి చేసింది. కోల్‌కతాలోని చారిత్రక ఈడెన్ గార్డెన్స్ మైదానంలో ఈ శనివారం (నవంబర్ 8) ఈ సన్మాన కార్యక్రమం జరగనుంది. ఈ సందర్భంగా రిచా ఘోష్‌కు బంగారు పూతతో చేసిన బ్యాట్, బాల్‌ను బహుమతిగా అందించనున్నారు. ఈ కానుకలపై బెంగాల్ క్రికెట్ దిగ్గజాలైన సౌరవ్ గంగూలీ, జులన్ గోస్వామి సంతకాలు ఉండటం విశేషం. ఇది ఈ సత్కారానికి మరింత ప్రత్యేకతను తీసుకువచ్చింది. 21 ఏళ్ల రిచా ప్రపంచకప్ టోర్నమెంట్‌లో ఒత్తిడిలోనూ అద్భుతంగా రాణించి జట్టు విజయంలో తన వంతు పాత్ర పోషించింది. ఈ కార్యక్రమం గురించి క్యాబ్ అధ్యక్షుడు సౌరవ్ గంగూలీ మాట్లాడుతూ.. రిచా ఘోష్ ప్రదర్శనను కొనియాడాడు. "అంతర్జాతీయ స్థాయిలో రిచా అద్భుతమైన ప్రతిభ, సంయమనం, పోరాట పటిమను ప్రదర్శించింది. ఆమె బెంగాల్ గర్వించదగ్గ యువతార. ఈ సన్మానం కేవలం ఆమె విజయాన్ని గౌరవించడానికే కాదు, బెంగాల్‌లోని యువ క్రీడాకారులు పెద్ద కలలు కనేందుకు స్ఫూర్తినివ్వడానికి కూడా" అని గంగూలీ వివరించాడు. బెంగాల్ నుంచి కూడా ప్రపంచ చాంపియన్లు రావొచ్చని భావి తరాలు నమ్మాలని ఆయన ఆకాంక్షించారు. సిలిగురి నుంచి ప్రపంచ చాంపియన్‌గా ఎదిగిన రిచా ఘోష్ ప్రయాణం ఎంతో స్ఫూర్తిదాయకమని క్యాబ్ ఒక ప్రకటనలో పేర్కొంది. ఆమె పట్టుదల, క్రమశిక్షణ, నిర్భయమైన ఆట తీరుకు నిదర్శనమని కొనియాడింది. రాష్ట్రంలో మహిళల క్రికెట్‌ను, యువ క్రీడాకారులను ప్రోత్సహించే తమ నిబద్ధతలో భాగంగానే ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు క్యాబ్ స్పష్టం చేసింది. తన కెరీర్ తొలినాళ్లలో ఎంతో ప్రోత్సాహం అందించిన సొంత అసోసియేషన్ నుంచి, అదీ ఈడెన్ గార్డెన్స్ వంటి ప్రతిష్ఠాత్మక వేదికపై

## షమీని కావాలనే పక్కనపెడుతున్నారు
# కోచ్ బద్రుద్దీన్ సంచలన ఆరోపణలు

- **రంజీ ట్రోఫీలో అదరగొడుతున్నా జట్టులో చోటు దక్కని షమీ**
- **సెలక్టర్లు ఉద్దేశపూర్వకంగానే షమీని విస్మరిస్తున్నారన్న అతని కోచ్**
- **టెస్టు జట్టును టీ20 ప్రదర్శన ఆధారంగా ఎంపిక చేస్తున్నారని విమర్శ**
- **ఫిట్‌నెస్ లేదనడం కేవలం సాకు మాత్రమేనని వ్యాఖ్య**
- **ఎంపిక కాకపోవడంతో షమీ మానసికంగా నిరాశలో ఉన్నాడని వెల్లడి**
- **త్వరలోనే ఘనంగా పునరాగమనం చేస్తాడని కోచ్ ధీమా**

**స్పోర్ట్స్, (ప్రజాస్వరం)**

టీమిండియా సీనియర్ ఫాస్ట్ బౌలర్ మహమ్మద్ షమీ దేశవాళీ క్రికెట్‌లో అద్భుతంగా రాణిస్తున్నప్పటికీ, జాతీయ జట్టులో అతనికి చోటు దక్కడం లేదు. రంజీ ట్రోఫీలో బెంగాల్ తరఫున ఆడుతున్న షమీ, తొలి మూడు మ్యాచ్‌లలో 15 వికెట్లు పడగొట్టి జట్టు విజయాల్లో కీలక పాత్ర పోషించాడు. అయినప్పటికీ, దక్షిణాఫ్రికా పర్యటనకు ఎంపిక చేసిన టెస్టు జట్టులో అజిత్ అగార్కర్ నేతృత్వంలోని సెలక్షన్ కమిటీ అతడిని విస్మరించింది. షమీ మ్యాచ్ ఫిట్‌నెస్‌పై ఆందోళనల కారణంగానే ఈ నిర్ణయం తీసుకున్నట్లు వార్తలు వస్తున్నాయి. ఈ నేపథ్యంలో షమీ వ్యక్తిగత కోచ్ మహమ్మద్ బద్రుద్దీన్, సెలక్టర్ల తీరుపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశాడు. "సెలక్టర్లు షమీని ఉద్దేశపూర్వకంగానే విస్మరిస్తున్నారని స్పష్టంగా అర్థమవుతోంది. దీనికి వేరే కారణం కనిపించడం లేదు. అతను అన్‌ఫిట్ కాదు. ఒక ఆటగాడు టెస్టు మ్యాచ్‌లు ఆడుతూ, రెండు గేమ్‌లలో 15 వికెట్లు తీశాడంటే అతను ఫిట్‌గా లేడని ఎలా అంటారు? అదంతా కేవలం ఒక సాకు మాత్రమే" అని బద్రుద్దీన్ ఇండియా టుడేతో మాట్లాడుతూ ఆరోపించాడు.

**టీ20 ప్రదర్శనతో టెస్టు జట్టు ఎంపిక**

టెస్టు జట్టు ఎంపిక విధానంపై బద్రుద్దీన్ తీవ్ర విమర్శలు చేశాడు. "టెస్టు జట్టును రంజీ ట్రోఫీ ప్రదర్శనల ఆధారంగా ఎంపిక చేయాలి. కానీ ఇక్కడ టీ20 ప్రదర్శనలను బట్టి నిర్ణయాలు తీసుకుంటున్నట్లుంది. ఇది సరైన పద్ధతి కాదు. ఎవరిని ఎంపిక చేయాలో వారు ముందే నిర్ణయించుకుని, అదే జాబితాకు కట్టుబడి ఉంటున్నారు. ప్రదర్శన, ఫిట్‌నెస్ అనేవి కేవలం చెప్పడానికి మాత్రమే" అని ఆయన మండిపడ్డాడు. గుజరాత్‌తో జరిగిన మ్యాచ్‌లో ఆఖరి రోజు పాత బంతితో షమీ అద్భుత ప్రదర్శన చేసి జట్టును గెలిపించిన తీరును ఆయన గుర్తుచేశాడు. బుమ్రా పనిభారం తగ్గించడానికైనా షమీని జట్టులోకి తీసుకుని ఉండాల్సిందని బద్రుద్దీన్ అభిప్రాయపడ్డాడు. "భారత్‌లో జరిగే సిరీస్‌లో ఇద్దరు ఫాస్ట్ బౌలర్లు మాత్రమే ఆడతారు. అయినా షమీని స్క్వాడ్‌లో ఉంచాల్సింది. రొటేషన్ పద్ధతిలో అతడిని ఉపయోగిస్తే బుమ్రాపై భారం తగ్గేది" అని అన్నాడు.

ఘనంగా పునరాగమనం చేస్తాడు: బద్రుద్దీన్

ఎంపిక కాకపోవడంతో షమీ నిరాశలో ఉన్నాడని, అయితే మానసికంగా చాలా దృఢంగా ఉన్నాడని బద్రుద్దీన్ తెలిపాడు. "ప్రదర్శన బాగుండి, జట్టులోకి ఎంపిక కాకపోతే ఎవరైనా బాధపడతారు. నీ పని నువ్వు చేయి, ప్రదర్శనతోనే సమాధానం చెప్పు అని నేను అతనికి చెబుతుంటాను. అతను కచ్చితంగా తిరిగి జట్టులోకి వస్తాడు. వచ్చినప్పుడు అందరి నోళ్లు మూయించేలా ప్రదర్శన చేస్తాడు" అని ఆయన ధీమా వ్యక్తం చేశాడు. షమీ తన 25 ఏళ్ల వయసులో ఎలా శిక్షణ తీసుకున్నాడో, ఇప్పుడు అంతకంటే ఎక్కువగా కష్టపడుతున్నాడని కోచ్ తెలిపాడు. "రోజూ 6 నుంచి 7 గంటలు మైదానంలోనే గడుపుతాడు. ఫిట్‌నెస్, ఫీల్డింగ్ డ్రిల్స్ సొంతంగా చేసుకుంటాడు. అంత కష్టపడే ఆటగాడి ఫిట్‌నెస్‌ను పరీక్షించాల్సిన అవసరం కూడా లేదు. అతనికి ఇంకా చాలా క్రికెట్ మిగిలి ఉంది. అవకాశం



# ఆర్సీబీని అమ్మేస్తున్నారు...

- **అమ్మకానికి ఐపీఎల్ జట్టు ఆర్సీబీ**
- **అధికారికంగా ప్రకటించిన ఆర్సీబీ యజమాని యునైటెడ్ స్పిరిట్స్**
- **ప్రధాన వ్యాపారంపై దృష్టి సారించేందుకే ఈ నిర్ణయం**
- **2026 మార్చి నాటికి అమ్మకం పూర్తి చేయాలని లక్ష్యం**
- **కొనుగోలు రేసులో ప్రముఖులు**

**స్పోర్ట్స్, (ప్రజాస్వరం)**

ఐపీఎల్‌లో అత్యంత ప్రజాదరణ కలిగిన జట్లలో ఒకటైన రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు (ఆర్సీబీ) అమ్మకానికి రానుంది. ఈ ఫ్రాంచైజీ యజమాని, ప్రముఖ ఆల్కహాల్ బేవరేజ్ సంస్థ యునైటెడ్ స్పిరిట్స్ లిమిటెడ్ (యూఎస్ఎల్) ఈ విషయాన్ని అధికారికంగా ప్రకటించింది. తమ ప్రధాన వ్యాపారంపై పూర్తిస్థాయిలో దృష్టి సారించే వ్యూహంలో భాగంగా ఈ నిర్ణయం తీసుకున్నట్లు బాంబే స్టాక్ ఎక్స్ఛేంజ్‌కు సమర్పించిన ఫైలింగ్‌లో పేర్కొంది. ఆర్సీబీ జట్టును నిర్వహిస్తున్న రాయల్ ఛాలెంజర్స్ స్పోర్ట్స్ ప్రైవేట్ లిమిటెడ్ (ఆర్‌సీఎస్‌పీఎల్), యూఎస్ఎల్‌కు పూర్తిస్థాయి అనుబంధ సంస్థగా ఉంది. ఈ పెట్టుబడిపై వ్యూహాత్మక సమీక్ష చేపడుతున్నట్లు యూఎస్ఎల్ తెలిపింది. దీని ప్రకారం, 2026 మార్చి 31 నాటికి ఈ అమ్మకం ప్రక్రియను పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు స్పష్టం చేసింది. ఈ నిర్ణయం పురుషుల ఐపీఎల్ జట్టుతో పాటు, మహిళల ప్రీమియర్ లీగ్ (డబ్ల్యూపీఎల్) జట్టుకు కూడా వర్తిస్తుంది. ఈ పరిణామంపై యునైటెడ్ స్పిరిట్స్ ఎండీ, సీఈఓ ప్రవీణ్ సోమేశ్వర్ మాట్లాడుతూ, "యూఎస్ఎల్‌కు ఆర్‌సీఎస్‌పీఎల్ ఒక విలువైన ఆస్తి. అయితే, మా ప్రధాన వ్యాపారమైన ఆల్కహాల్ బేవరేజెస్ పరిశ్రమకు ఇది సంబంధం లేనిది. వాటాదారులందరికీ దీర్ఘకాలిక ప్రయోజనాలు అందించేందుకు మా పోర్ట్‌ఫోలియోను సమీక్షించుకుంటున్నాం. ఇందులో భాగంగానే ఈ నిర్ణయం తీసుకున్నాం. ఆర్‌సీబీ ప్రయోజనాలను కూడా దృష్టిలో ఉంచుకుంటాం" అని వివరించారు. యూఎస్ఎల్ మాతృసంస్థ డయాజియో ఈ అమ్మకం ప్రక్రియను ఇప్పటికే ప్రారంభించినట్లు తెలుస్తోంది. అమ్మకం ప్రక్రియకు ఒక నిర్దిష్ట గడువును ప్రకటించడం చూస్తుంటే, ఇప్పటికే కొనుగోలుదారులతో చర్చలు తుది దశకు చేరుకొని ఉండవచ్చని మార్కెట్ వర్గాలు విశ్లేషిస్తున్నాయి. ఆర్సీబీని కొనుగోలు చేసేందుకు పలువురు ప్రముఖ పారిశ్రామికవేత్తలు ఆసక్తి చూపుతున్నట్లు సమాచారం. వీరిలో అదానీ గ్రూప్, జేఎస్‌డబ్ల్యూ గ్రూప్‌నకు చెందిన జిందాల్స్, సీరమ్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఇండియా అధినేత అదార్ పూనావాలా, దేవయాని ఇంటర్నేషనల్ గ్రూప్ చైర్మన్ రవి జైపూరియాతో పాటు అమెరికాకు చెందిన ఒక ప్రైవేట్ ఇన్వెస్ట్‌మెంట్ కంపెనీ కూడా రేసులో ఉన్నట్లు వార్తలు వస్తున్నాయి.



## రైనా, ధావన్‌లకు షాక్.. బెట్టింగ్ యాప్
# ప్రమోషన్ కేసులో ఆస్తులు అటాచ్

**స్పోర్ట్స్, (ప్రజాస్వరం)**

టీం ఇండియా మాజీ క్రికెటర్లు సురేష్ రైనా, శిఖర్ ధావన్‌లకు భారీ షాక్ ఇచ్చింది ఈడీ. ఆన్లైన్ బెట్టింగ్ యాప్స్ ప్రమోషన్ సంబంధించిన కేసులో రైనా, ధావన్‌ల ఆస్తులను అటాచ్ చేసింది. బెట్టింగ్ యాప్స్ కేసులో పలువురు క్రికెటర్స్ పై మనీ లాండరింగ్ కేసు నమోదైన సంగతి తెలిసిందే. అయితే ఈ కేసులో రైనా, ధావన్‌లకు చెందిన రూ.11.14 కోట్ల విలువైన ఆస్తులను ఈడీ అటాచ్ చేసింది. కాగా ఇదే కేసులో ఇదివరకే మాజీ క్రికెటర్లు యువరాజ్ సింగ్, హర్భజన్ సింగ్‌ను కూడా ఈడీ గతంలోనే విచారించగా.. వారిపై



ఎలాంటి చర్యలు తీసుకుంటారోనని సర్వత్రా చర్చ నడుస్తోంది. ఆన్లైన్ బెట్టింగ్ యాప్స్ ప్రమోషన్ కేసులో ఎవ్వరినీ వదలబోమని ఇప్పటికే అధికారులు ప్రకటించగా.. ఆ దిశగా చర్యలు తీసుకోవడంపై ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY PURAM MAHESHWAR PRINTED AT HARI HARA ART PRINTERS, H.NO. 6-185, TOOPRAN, DIST. MEDAK, TELANGANA-502336. AND PUBLISHED AT H.NO. 4-50/18, KALLAKAL, VILL-KALLAKAL,(PO), KALLAKAL, (M) MANOHARABAD, DIST, MEDAK, TELANGANA-502336,
EDITOR: PURAM MAHESHWAR. RNI NO : TELTEL/2006/17154, CELL : 8008609999